అందరూ
సుఖ సంతోషాలతో...
హాస్యానందంగా
ఉండాలని...
ఆంగ్ల నూతన సంవత్సర
మరియు
సంక్రాంతి
శుభాకాంక్షలు



హాస్యానందం



# హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక

తెలుగులో
వెలువడుతున్న
ఏకైక హాస్య
మాస పత్రిక

జనవరి-2022
వెల: రూ.20



నటకిరీటితో... నవ్వుల మరాఠి!

చక్కెర'కేళి' పోటీలో
బహుమతి పొందిన
కార్టూన్లు, కవితలతో
అనుబంధం



గుళ్ళపల్లి అరుణకుమారి
స్మారక కార్టూన్ పోటీ-2022
ఫలితాలు



బాపు రమణ అకాడమీ
ఆత్రేయపురం-హైదరాబాద్
2021 అవార్డు ప్రదానోత్సవం
15-12-2021

# బాపురమణల అవార్డు ప్రదానోత్సవం 2021



బాపు పురస్కారం-2021 అందుకుంటున్న ప్రఖ్యాత కార్టూనిస్టు శ్రీ శంకు



రమణ పురస్కారం-2021 అందుకుంటున్న ప్రఖ్యాత హాస్య రచయిత శ్రీ శంకరమంచి పార్థసారథి

వివరాలు 33వ పేజీలో

స్వచ్ఛమైన చిరునవ్వుకి... అచ్చమైన చిరునామా...

# హాస్యానందం

సంపూర్ణహాస్య మాస పత్రిక


**Publisher& Editor-**
**Ramu.P**

Full Pillar :Bnim
Cartoon Feature Editor:Bachi

జనవరి-2022
19వ సంవత్సరం ✦ 211 వ సంచిక

ముఖచిత్రం: ఆలియాభట్
కార్టూన్: వడ్డేపల్లి వెంకటేష్

D.J.P: P. Ramalakshmi, 9440304993
Digital Media Director: Surya (Surya toonS.com)

సంవత్సర చందా-రూ.300/-(పోస్టల్ చార్జీలతో)
2 సంవత్సరాల చందా-రూ.500/-(పోస్టల్ చార్జీలతో)
జీవిత చందా- రూ.5000/-లు



Editorial Office:
HASYANANDAM
# 8-215/4, Near Ramalayam,
Po:YERRABALEM-522 503
Mangalagiri Mandal, Guntur dist.
Ph : 9849630637

Hyderabad & Secunderabad Distributors:
M.Panduranga, Risingsun News Agency
Abids, Hyderabad. Cell. 9666680857.



గమనిక:
ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది మా అభిమతం కాదు. ఈ పత్రికలో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.



**Well Wishers:**
Dr.K.V.Ramanachary, (I.A.S.Retd)
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Gudibandi Venkat Reddy


## హాయ్...సానందంగా...

**హాస్యానందం అభిమానులకు... ఆప్తులకు... హాస్యప్రియులకు ఆంగ్ల నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు!**

సమయం చాలా విలువైనది... తిరిగిరానిది అని అందరూ అనే మాట మనం వింటూనే ఉంటాం... కానీ ఎంతమంది సమయపాలన చేస్తున్నారన్నది ఎవరికివారు వేసుకోవలసిన ప్రశ్న ! ఎందుకంటే ఆలస్యానికి మనం 'ఇండియన్ పంక్చువాలిటీ' అని మన తప్పిదానికి ముద్దుపేరు కూడా పెట్టుకున్నాం. అసలీ పేరు పెట్టింది ఎవరు? ఎవరికోసం? ఆ 'పంక్చువాలిటీ' పాటిస్తున్నది ఎవరు? పది నిముషాలు ముందుంటే 'ఖాళీగా' ఉన్నాడని అనుకుంటారనే 'భ్రమలో' టైంకి రాకపోవటం ఫ్యాషన్ అయిపోయింది. బాధాకరమైన విషయమేమిటంటే అపాయింట్‌మెంట్ ఇచ్చాక కూడా టైం పాటించకపోవటం! ఒక పది నిముషాలు ముందుంటే ఎన్ని పనులు సక్రమంగా జరుగుతాయో, ఎంత ప్రశాంతంగా ఉంటామో... తెలుస్తుంది. ఎదుటివారిని వేలెత్తి చూపించే మనం మొదటగా ఈ సమయపాలన చేసి వారికి ఆదర్శంగా నిలుద్దాం! మనం చేస్తున్న ఈ 'తప్పిదం' వలన 'దేశానికి' సంబంధించిన ఓ పద్ధతిగా చిత్రీకరించిన వాళ్ళ నోర్లు మూయిద్దాం. మన నుంచే మొదలెట్టి ఈ కొత్త సంవత్సరంలో సమయపాలన పాటిద్దాం...

అందరూ ఆనందంగా...
ఆరోగ్యంగా ఉండాలని
కోరుకుంటూ...

Ramu.P



# ఎక్కడెక్కడ ఏమేమున్నాయి?...

## కథలు...


| | | |
|---|---|---|
| ఉమ్మడి కుటుంబం | -పి.వి.రామశర్మ | -14 |
| లక్ష లైకుల నోము | -శ్రిష్టి శేషగిరి | -36 |
| గొర్రెల లెక్క | -సంగనభట్ల చిన్నరామకిష్టయ్య | -42 |


## శీర్షికలు


| | | |
|---|---|---|
| ప్రోత్సాహక బహుమతులు | | -6 |
| ఫన్‌పంచ్ | గుండు సుదర్శన్ | -8 |
| 'పన్'చదార చిలుకలు | శంకరనారాయణ | -11 |
| నవ్వించే రాగాలు | ఎన్.పి.ఎస్.రావు, విట్టుబాబు | -12 |
| వెర్రిమాలోకం | పి.ప్రియాంక | -17 |
| తర్కారావు కథలు | గంగాధర్ వడ్లమన్నాటి | -20 |
| మాటల్లేవ్... | | -34 |
| సెవెన్ స్మైల్స్ | | -41 |
| నెలనెలా నవ్వుల వెన్నెల | | -48 |


## సీరియల్స్



| | | |
|---|---|---|
| ఇందు చందు-నవ్వులవిందు | కండ్లకుంట శరత్‌చంద్ర | -44 |


## ప్రత్యేకం


| | |
|---|---|
| గుళ్ళపల్లి అరుణకుమారి స్మారక కార్టూన్ పోటీ ఫలితాలు | -18 |


**చక్కెర'కేళి' పోటీ ఫలితాలు: 21-32 పేజీల వరకు** బహుమతి పొందిన కార్టూన్లు కవితలతో పాటు మరికొన్ని మంచి కార్టూన్లు, కవితలు ప్రచురించటం జరిగింది. ఈ పేజీలు బయటకు లాగి పిన్ చేసుకుంటే ఓ చిన్న పుస్తకంగా ఏర్పడుతుంది.


| | |
|---|---|
| బాపు-రమణ పురస్కార మహోత్సవం-2021 | -33 |


## ఈ సంచికలో కార్టూనిస్టులు

- జయదేవ్
- సరసి
- ఏవీఎమ్
- శంకు
- గోపాలకృష్ణ
- డా॥ పూతేటి
- బాచి
- వడ్డేపల్లి వెంకటేష్
- ప్రేమ్
- చక్రవర్తి
- యువరాజ్
- శాబ
- డి.శంకర్
- రావు.ఆర్.ఎస్.
- భగవాన్
- అరుణ్
- పద్మ
- గౌతమ్
- శ్రీధర
- ఆదినారాయణ
- టి.ఆర్.బాబు
- పుష్ప
- శేఖర్
- వర్చస్వి
- ప్రసాద్ కాజ
- జీవీఎస్
- నాని
- రంగరాజు
- నాగిశెట్టి
- హరగోపాల్
- రంగాచారి
- ప్రసిద్ధ
- సునీల్
- కృష్ణ
- గుత్తులశ్రీనివాస్
- దొరశ్రీ
- శర్మ
- తోపల్లి ఆనంద్
- ప్రభాకర్
- సుందరం
- మోహన్ కుమార్
- జి.ఎస్.ఆర్.
- పూర్ణ
- సాయికృష్ణ
- గాంధి
- ఎమ్.ఎ.రవూఫ్
- మానేపల్లి
- జాకీర్
- కాశ్యప్
- జెన్నా
- శ్రీ
- శ్రీధర్
- సుధాకర్
- సీతారామ్
- పెండేల
- శంబంగి
- క్రిప్

**కథలకు బొమ్మలు:** గోపాలకృష్ణ, కృష్ణ, దయాకర్, వెంకట్

## కార్టూన్ శీర్షికలు


| | | |
|---|---|---|
| గీతలో సామెత | -డా॥పూతేటి | -4 |
| అబ్బాయి పెళ్ళి | -జయదేవ్ | -16 |
| స్పోర్టివ్ | -బాచి | -38 |
| హే భగవాన్! | -భగవాన్ | -39 |
| ఏడువారాల నవ్వులు | -అరుణ్ | -40 |
| సోగ్గాడే...చిన్ని... | -జాకీర్ | -43 |
| నవ్వే మందు | -ప్రసిద్ధ | -46 |
| బాసిజం | -హరగోపాల్ | -47 |

హాస్యానందం సౌజన్యంతో

ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీ హరగోపాల్ గారు వారి తండ్రి శ్రీ కమ్మదనం జగదీశ్వరాచారి గారి జ్ఞాపకార్థం ఈ కార్టూన్ పోటీ నిర్వహిస్తున్నారు.



# శ్రీ కమ్మదనం జగదీశ్వరాచారి స్మారక కార్టూన్ పోటీ

- మొదటి బహుమతి -రూ.5,000/-లు + ప్రశంసాపత్రం
- రెండవ బహుమతి -రూ.3,000/-లు + ప్రశంసాపత్రం
- మూడవ బహుమతి-రూ.2,000/-లు + ప్రశంసాపత్రం
- 10ప్రత్యేకబహుమతులు -రూ.500/-లు + ప్రశంసాపత్రం

కార్టూన్లు చేరవలసిన ఆఖరు తేదీ : 15-02-2022

✦ నవ్వించే కార్టూన్లకే ప్రాధాన్యం.
✦ సామాజిక స్పృహ ఉంటే మరీ మంచిది.
✦ ఒకరు 3 కార్టూన్లు పంపవచ్చును.
✦ బహుమతి పొందిన కార్టూన్లు మార్చి 2022 హాస్యానందంలో ప్రచురించబడుతుంది.

కార్టూన్లు ఈ మెయిల్‌కి పంపవలెను-hasyanandampoteelu@gmail.com

బహుమతి ప్రదానం మే,20, తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం సభలో జరుగుతుంది.

ఆర్ట్ బార్
Art Bar
Art is where...work meets love


Creative Art works
Logo Design
Visiting Cards - Pamphlets
Design & Printing
School Art Works
Wall Writing
Fabric Painting

N. Rajasekhar Reddy
Artist - Illustrater
Cartoonist - Caricaturist
Designer - Drawing & Painting
Instructor
9985340003


Art Clasess
EVERY Mon & wednesday 6pm to 7pm
EVERY Sunday 10am to 12am

Patelkunta(Huda) Park Gate Opp. Road, Vijaya Nagar Colony, Kukatpally, Hyderabad-72, TELANGANA

## ఈ నెల ప్రోత్సాహక బహుమతులు




మన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో **కార్టూన్ ఇష్టులు శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు** ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి **ఒక మంచి కార్టూన్‌కి రూ.1000/-లు** బహుమతిగా ఇస్తున్నారు.






మంచి కార్టూన్లు వేసే కార్టూనిస్ట్‌లను ప్రోత్సహకంగా **ప్రముఖ కార్టూనిస్టు శ్రీ ఏపీఎమ్‌గారు** ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి **ఒక మంచి కార్టూన్‌కి రూ.1000/-లు** బహుమతిగా ఇస్తున్నారు.








కార్టూన్‌ని ప్రాణంగా ప్రేమించిన **శ్రీమతి వాగ్దేవి జ్ఞాపకార్థం** కార్టూన్ కళని ఆరాధిస్తున్న కార్టూనిస్ట్‌లకు **వాగ్దేవి పురస్కారం-** ప్రతినెలా ఒక కార్టూనిస్ట్‌కి **1000 రూపాయలు& ప్రశంసాపత్రం** **శ్రీ వాగ్దేవి విశ్వేశ్వరరావు గారు** అందజేస్తున్నారు.


ఈ నెల పురస్కార గ్రహీత **–అరుణ్**






కార్టూనిస్ట్ **శ్రీ జె.ఎస్.ఆర్.**
**(జె.శ్రీరామచంద్రమూర్తి గారు)**
వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం
కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలని
హాస్యానందంకు వచ్చిన కార్టూన్లోంచి
ఒక మంచి కార్టూన్‌కి
**ప్రతినెలా 500 రూపాయలు**
**బహుమతిగా ఇస్తున్నారు.**







కార్టూనిస్టులపై ప్రేమతో, వాత్సల్యంతో
**శ్రీకుప్పచ్చి సుందరేశయ్య,**
**శ్రీమతి సత్యవతి (కోవూరు) వార్లు**
కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే
సదుద్దేశంతో హాస్యానందంకు వచ్చిన
కార్టూన్లోంచి ఒక మంచి కార్టూన్‌కి
**ప్రతినెలా 500 రూపాయలు**
**బహుమతిగా ఇస్తున్నారు.**




కార్టూన్ కళతో
మనల్ని నవ్విస్తున్న
కార్టూనిస్టులకు
కృతజ్ఞతా పూర్వకంగా
**శ్రీ కావూరి శ్రీనివాస్,**
**సూరత్ గారు**
వారి తండ్రిగారు
**శ్రీ కావూరి లక్ష్మీకాంతం గారి స్మారకంగా**
హాస్యానందంకు వచ్చిన కార్టూన్లోంచి
ఒక మంచి కార్టూన్‌కి
**ప్రతినెలా 500 రూపాయలు**
**బహుమతిగా ఇస్తున్నారు.**










నటకిరీటి

## డా॥ రాజేంద్రప్రసాద్ ఫన్ ప్రశ్నలకు-

## సుదర్శనమ్ పంచ్ సమాధానాలు

*Cartoons: Samgram*

✦ హాస్యానికి పరాకాష్ట?

**చార్లీచాప్లిన్...! వెండి తెరమీద పడి ఘనీభవించిన (నవ్వుల) కన్నీటి చుక్క!! గిలిగింతల నవ్వుల వెనక గిచ్చే కన్నీటి ముల్లు!!**





✦ టాలెంట్ గొప్పదా? లక్ గొప్పదా?

**'టాలెంట్' ప్రూవ్ అయ్యే అవకాశాన్ని తెచ్చే 'లక్' గొప్పది!**

✦ అన్నీ నిజాలే మాట్లాడితే ఏమౌతుంది?

**'ఏప్రిల్ ఒకటి విడుదల' అవుతుంది! బతుకు బ(బే)జారు అవుతుంది! దివాకరం గడసరి కాబట్టి నెగ్గుకొచ్చాడు... అదే ఏ సుదర్శనమో అయితే... అంతేమరి!!**




✦ మీకు గుండు పుట్టుకతోనా... తయారు చేశారా?

**మీకు తెలీని మర్మమేముంది మహాప్రభో... గుండు పుట్టుక ఉంగరాల జుట్టుకే ఎరుక!!**



✦ గతంలో పిల్లలకి పాఠాలు చెప్పేవారంట...కాలేజీలో?

**అవును... అవి(వే) పాఠాలు అనుకునేవాడిని... కాదని తర్వాత తెలిసింది... నాకు వాళ్ళకీ కూడా!!**





✦ భర్త అంటే భరించేవాడు కదా! మరి భార్య అంటే?

**'భరించరా(లే)నిది' అని చెప్పించి ఇరికిద్దామనే?! అబ్బా... ఆశ... దోశ... అప్పడం... ఆవ(వి)డ! హమ్మో!!**




✦ దేముడు అన్నిచోట్లా ఉన్నాడని ఎలా చెప్పగలరు?

**ఒక్కచోట(మాత్రమే) కూడా లేదు కాబట్టి!!**

✦ తిరుపతిలో కేశాలు ఎందుకిస్తారు మాస్టారూ?


**మళ్ళీ వస్తాయి కాబట్టి!! మా 'స్టారూ'!**



✦ ఏ ఎండకి ఆ గొడుగు అంటారు. ఎండలెన్ని రకాలు?

**గొడుగు లెన్ని రకాలో...అన్ని!!**








✦ ఇంతకీ నా అప్పు(ప్రేమలేండి) ఎప్పుడు తీరుస్తారు?
**ఇది ఏడుకొండల వాడి అప్పులా ఎప్పటికీ తీర(కూడ)నిది...! వడ్డీ కడుతూనే ఉంటా(ప్రేమలేండి)!**



✦ మగాళ్ళకి సెన్సాఫ్ హ్యూమర్ ఎక్కువుంటుంది. మరి ఆడవాళ్ళకి?
**సెన్సాఫ్ 'హేమర్'... సెన్సాఫ్ 'రూమర్' ఎక్కువుంటుంది!**

✦ 'నవ్వలేక చచ్చాం' అంటారు. హాయిగా నవ్వుకుని, చావడ మెందుకు?
**చచ్చేలా నవ్వటం వల్ల!!!**





✦ హీరో రాజేంద్రప్రసాద్‌తో మీ పరిచయం?
**వందేళ్ళకైనా వాడిపోని పొగడపూల సుగంధం...! ఆనాటి 'నారద' బంధం ఈనాటికీ 'విష్ణుమాయే'!!**





✦ పదవికీ పొజిషన్‌కి తేడా ఏంటి?
**ఇది పొగరు... అది పవరు! ఇది కరప్షన్... అది కనె(ల)క్షన్!!**

✦ నేనోసారి రివాల్వర్ తెస్తే కంగారు పడ్డారెందుకు?
**ఛ ఊర్కోండి...కామెడీ కాకపోతే! మీరు తెచ్చింది శ్రీవారి లడ్డు కాదు, కంగారు పడకుండా ఖంగుతినకుండా కళ్ళకద్దుకోవడానికి!!... ఫారిన్ రివాల్వర్ (పేలటం పక్కా)! ఇహ కంగారెందుకంటారా? మీకు గురిచూసి పే(కా)ల్చటం కూడా వచ్చని ఖచ్చితంగా తెలియడం వల్ల!!**



✦ మీరు హెయిర్ కటింగ్ సెలూన్‌కి వెళ్ళినట్లు తెలిసింది... ఏం పని?
**కట్ చేసిన (వాళ్ళ) హెయిర్ కలక్ట్ చేసుకుందామని... విగ్గుతో పని! లేకపోతే ఏంటి సార్, మీరు మీ జోకులూ... క్రాఫింగ్ ఒక్కటే పనా?... కనబడనవి పట్టుకుని కలరింగ్ చేయించుకోవద్దా?!**




✦ అప్పట్లో తిరుమల కొండ నడిచి ఎక్కాం గుర్తుందా?
**మీ నడకని 'ఎక్కటం' అంటారు... నా నడకని(?) 'పా(దే)కటం' అంటారు... నా కోసం ఆగి ఆగి ఎక్కటం వల్ల నడక మర్చిపోయి మీరు...పాకి పాకి ఎక్కటం వల్ల పాకటం బాగాప్రాక్టీస్ అయి నేను!! ఇప్పటికీ, కొండల విషయంలో నా కామెడీ కంటిన్యూ అవుతోంది.**






**✦ ఆర్.శ్రీనివాస్, కెనడ**

ప్రతి నెలా హాస్యానందం నిర్వహిస్తున్న కార్టూన్ పోటీలు చూస్తుంటే కార్టూనిస్టులకు కల్ప తరువు హాస్యానందం అనిపిస్తోంది. ఎంతోమంది హాస్యానం దాన్ని వేదిక చేసుకుని ఎన్నెన్ని బహుమతులు ఇస్తున్నారో వారం దరికీ నా అభినందనలు. నా క్కూడా ఒక కార్టూన్ పోటీ పెట్టా లనే కోరిక కలుగుతుంది. కొత్త సంవత్సరంలో హాస్యానందంతో కలిసి ఒక పోటీ నిర్వహిస్తాను. మన కార్టూనిస్టులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతులు పొందాలన్నదే నా కోరిక. అలాగే ప్రతినెలా కార్టూనిస్టులకు ప్రోత్సాహక బహుమతులు ఇస్తున్న కార్టూనిష్టులందరికీ నా హృదయపూర్వక అభినందనలు. ఈ నవ్వుల జైత్రయాత్ర ఇలాగే కొనసాగాలని మనసారా కోరుకుంటున్నాను.



**✦ జి.వి.జయశ్రీ, విజయనగరం**

హాస్యానందం మహిళలకోసం ప్రత్యేకంగా కార్టూన్ల, కథల పోటీ పెట్టడం నిజంగా అభినందించదగ్గ విషయం... అలాగే మహిళల ప్రత్యేక సంచిక... అదీ కార్టూన్లు కథలతో తీసుకు రావాలనే మీ ఆలోచనకు మా హాట్సాఫ్! ఒక పత్రికని నిర్వహించడమే కష్టతరమైన ఈ రోజుల్లో ఉత్సాహంగా కొత్త కొత్త ఆలోచనలతో, కొత్త కొత్త పోటీలతో హాస్యానందాన్ని నిర్వహిస్తున్న మీకు ఆ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను.

**✦ జి.భాగ్యరాజ, బెంగళూరు**

హాస్యానందంలో కార్టూన్లు, కథలు నవ్వించే అస్త్రాలైతే... ముందు పేజీలో 'హాయ్ సానందంగా'లో రాముగారు రాసే వాక్యాలు మార్గ దర్శకాలు. ఒక కాలమ్‌లో కొద్ది పాటి వాక్యాలు చాలా బాగుంటు న్నాయి. ఇవన్నీ కలిపి ఒక పుస్తకంగా తీసుకువస్తే బాగుంటుందేమో ఆలోచించండి! ఎనీహౌ హాస్యానందం మా ఇంటిల్లీపాది అభిమాన పత్రిక... మున్ముందు కూడా పత్రిక ఇలానే తీసుకురావాలని మన సారా కోరుకుంటున్నాను.

**✦ ఎస్.అరుణ కుమారి, ఖమ్మం**

హాస్యానందం డిశంబర్ సంచికలో ప్రచురించిన ఫన్‌పంచ్ సమా ధానాలు చాలా బాగున్నాయి. సుదర్శన్‌గారికి అభినందనలు. ప్రతి పేజీని శ్రద్ధగా రూపొందిస్తున్న మీకు మీ టీంకు అభినందనలు. రాబోవు కాలంలో హాస్యానందం మరింతగా ఎదగాలని మనసార కోరుకుంటున్నాను.




**శ్రీ గుదిబండి వెంకట రెడ్డిగారు నిర్వహించిన కార్టూన్ పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానోత్సవ సభ**

**09-01-2022, ఆదివారం ఉదయం10గంటలకు శ్రీ కె.వి.రమణ గారి క్యాంపు కార్యాలయంలో ఎ.సి.గార్డ్స్, ఇన్‌కం టాక్స్ టవర్ దగ్గర, మసాబ్‌టాంక్, హైదరాబాద్‌లో జరుగును.**



**హాస్యానందం పురస్కారం**

కళాకారులను, కార్టూనిస్టులను ప్రోత్సాహిస్తున్న
**శ్రీ గుదిబండి వెంకటరెడ్డి గారికి**
మా శ్రేయోభిలాషి
**డాక్టర్ కె.వి.రమణగారి సమక్షంలో**
**హాస్యానందం**
**కృతజ్ఞతా పూర్వకంగా సత్కరిస్తోంది.**




# 'పన్'చదార చిలుకలు

'హాస్యబ్రహ్మ' డా॥ శంకరనారాయణ

*Cartoons: Ramseshu*




'ధర' పెట్టక పోతే ధరణి లేదు!



'లైఫ్‌లాంగ్ సర్వీసు' చేసేది
గుండె ఒక్కటే!



'వందే'మాతరం అంటారు
కొందరు క్రికెట్ ఆటగాళ్ళు!



'విత్త'నాలు లేకుండానే పంట
పండించేవాడు అదృష్టవంతుడు.




'విష్ యూ బెస్ట్ ఆఫ్ లుక్' అని
ఆశీర్వదించమంటారు
నటీమణులు.




'బిల్' ఫీలింగ్ కూడా...
'ఇల్' ఫీలింగే!



చెవిటి మిషన్ పెట్టుకుంటే
అదే నాకు విందు, 'విన్'దు
అనుకుంటాడు బధిరుడు



జడ్జీలు పిల్లలు ఒకటే!
వాళ్ళు వీళ్ళు 'బెంచీ'ల మీద
కూర్చుంటారు.



అందరూ
'పొగ'ను
పీలుస్తారు...
తెలుగువాడు
మాత్రం
తాగుతాడు.



ఒలింపిక్స్‌లో
కన్నా
'పెళ్లి ఆడి'
గెలవడం
మిన్న

# నవ్వించే రాగాలు

గోరంత దీపం చిత్రంలోని
'రాయినైనా కాకపోతిని' పాటకు పేరడీ

**-ఎన్.పి.ఎస్.రావు, న్యూజిలాండ్**



**మం**త్రి నైనా కాకపోతిని.. తంత్రమెంతో చేయగా..
ఎంపి నైనా కాకపోతిని కుంభకోణము చేయగా...
కార్పోరేటరు కాకపోతిని మున్సిపాల్టీ మింగగా..
పంచభూతాలన్నింటిని కొంచ కొంచము... నంచగా....

**॥మంత్రి నైనా కాకపోతిని॥**

**చరణం:**

అడవినైనా కొండ లైనా... అడుగు మిగలక దోచనా...
అందువల్లా కేసు లైతే కోర్టు చుట్టూ తిరగనా...
పదవి ఊడి భ్రష్టు పడితే పైరవీలను చేయనా..
కాలమెల్లా 'కబ్జ దార'ను ప్రజల నిందను మోయనా...

**॥మంత్రి నైనా కాకపోతిని॥**

**చరణం:**

నాయకుడినే కాకపోతిని నల్ల ధనమును దాచగా...
పిటీషన్లను శరము చేసే ఘనత కోర్టులు చూపగా...
అసలు మూగ ప్రజలకే ఈ విషయమంతా చాటగా...
మీడియా ఒకటేద్చేనేల తీగనంతా లాగగా..
మా ప్రాణములనే తీయగా...

**॥మంత్రి నైనా కాకపోతిని॥**

# టీశతకం

**-విట్టుబాబు**

**భా**రత దేశమునందున
నేరీతిని నినుఁ గనుగొని రెవరెట్టులనో
నారచనన్ జెప్పెద ఘన
సారముగల నీదు చరిత చారిత్రక 'టీ' **9**

**అ**స్సామున సింగ్పో తెగ
నిస్సందేహముగఁ ద్రాగు నినుఁ జూడగనే
బ్రూసోద్దర ద్వయము గని
యస్సీ! చైనాకు పోటి యనుకొంటిరి 'టీ' **10**

**వ**నిలో సింగ్పోతెగ యా
ఘనమౌ తేయాకుఁ బెంచుఁ గారణమేదో
మణిరాం దత్తా చెప్పగ
విని యా రాబర్టు బ్రూసు వేడ్కంగనె 'టీ' **11**

**మ**రణించగ రాబర్ట్ , సో
దరుడగు చార్లెస్సు బ్రూసు తన బాధ్యతగా
నెరనమ్మి నీదు ఘనతను
ధరలో నిలిపెను బ్రియముగ ధన్యుడులే 'టీ' **12**

**చె**లరేగి డార్జిలింగ్, కే
రళమున, నా నీలగిరిని, రయమున నూటీ
తలమున, కచారు, కోల్కత
వెలిసితి ఘనచరిత నిల్పి వేలనుతుల్ 'టీ' **13**

**ము**న్నుగ నా యాంగ్లేయులు
నిన్నిచ్చిరి యుచితమనుచు, నేర్పును గనవే!
నిన్నికఁ బ్రతియింట నిలిపి
రన్నా! వ్యాపారమదియె! ఔననవే 'టీ' **14**

**న**ల్లనిదో పచ్చనిదో
తెల్లని పాలను గలసిన తేనీరదియో
చల్లనిదో వేడిదా మన
యుల్లము నే దోచి ఘనత నొందెనులే 'టీ' **15**

**సా**యంత్రము వఱకు నహా!
నే యంత్రము వోలెఁ బనుల నేర్పునఁ జేయన్
గాయము నలసిన క్షణమున
మాయలు జేయుదువు నీదు మధురిమతో 'టీ' **16**

(సశేషం)




కార్టూనిస్ట్ **డా॥ భువన్**, వారి కుమారుడు **చి॥నూక హర్ష చైతన్య వివాహం చి॥సౌ॥ శ్రావ్యతో** త్వరలో జరగబోతున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, వారి వివాహ ఘట్టానికి గుర్తుగా 'హాస్యానందం'తో కలసి అమితానందంతో **'ప్రేమ-పెళ్ళి-భార్యాభర్తలు'** అనే మూడు విభిన్నాంశాలపై **మూడు ప్రత్యేక పోటీలు** నిర్వహిస్తున్నారు. కవులూ, కార్టూనిస్టులూ, కథా రచయితలూ 'ప్రేమకు జిందాబాద్' అంటారో... 'పెళ్లా మజాకా' అంటారో... 'భార్యాభర్తల బంధం జన్మజన్మల జీడిపాకం సంబంధం' అంటారో - అది వారి యిష్టం. ఆ చెప్పేది మాత్రం నలుగురినీ నవ్వించేదిగా, హాయిగా, ఆహ్లాదంగా ఉంటే చాలు. బహుమతిని స్వంతం చేసుకోవచ్చు!

## కవితల పోటీ — అంశం: ప్రేమ


పూర్తి హాస్యం, వ్యంగ్యంతో కూడిన కవితలు మాత్రమే అర్హమైనవి. ఎట్టి పరిస్థితులలోనూ కవిత 30 లైన్లు దాటకూడదు

| | |
|---|---|
| ప్రథమ బహుమతి | -రూ. 2,000 |
| ద్వితీయ బహుమతి | -రూ. 1,000 |
| ప్రత్యేక బహుమతులు (5) | -రూ. 500 |

## కార్టూన్ల పోటీ — అంశం: పెళ్ళి

క్యాప్షన్‌లెస్ లేదా సింగిల్ క్యాప్షన్ కార్టూన్లకు మాత్రమే ప్రాధాన్యం. కార్టూన్ కచ్చితంగా నవ్వించేదిగా ఉండాలి!

| | |
|---|---|
| ప్రథమ బహుమతి | -రూ. 2,000 |
| ద్వితీయ బహుమతి | -రూ. 1,000 |
| ప్రత్యేక బహుమతులు (5) | -రూ. 500 |



**ఆఖరు తేది 5.3.2022**

## కథల పోటీ — అంశం: భార్యాభర్తలు

కథ పూర్తిగా హాస్యభరితంగా ఉండాలి. వ్రాతలో రెండు పేజీలకు దాటకుండా ఉండాలి.

| | |
|---|---|
| ప్రథమ బహుమతి | -రూ. 2,000 |
| ద్వితీయ బహుమతి | -రూ. 1,000 |
| ప్రత్యేక బహుమతులు (5) | -రూ. 500 |

**మీ ఎంట్రీలు 'ఇ మెయిల్' కి పంపవలెను**

- ఏ పోటీకి ఏ 'అంశం' ఇచ్చామో... దానికి అందరూ కట్టుబడి ఉంటే మంచిది. అంశం మారితే బహుమతి చేజారుతుందనే విషయం మీకు తెలియనిది కాదు.
- పోటీలలో పాల్గొనే వాళ్ళందరూ తమ పాస్‌పోర్టు సైజు ఫోటో, ఐదు లైన్ల బయోడేటా, చిరునామా, ఫోన్ నెంబరు, బ్యాంక్ ఎకౌంట్ వివరాలు లేదా ఫోన్ పే నెంబరు తప్పనిసరిగా సమర్పించాలి.
- బహుమతి పొందిన కథలూ, కార్టూన్లు, కవితలతో హాస్యానందం మాసపత్రిక ప్రత్యేక అనుబంధ సంచిక (సప్లిమెంట్) వెలువడుతుంది. సాధారణ ప్రచురణకు ఎంపికైన రచనలు కొన్నింటికి సైతం ఈ అనుబంధంలో చోటు దక్కే అవకాశముంది.
- ప్రత్యేక సందర్భం కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తోన్న ఈ పోటీలలో విరివిగా పాల్గొని, ప్రత్యేకంగా రాసిన మీ మీ కవితలతో కవులూ, కార్టూన్లతో కార్టూనిస్టులూ, కామెడీ కథలతో కథకులూ, ప్రత్యేకంగా గడువు తేదీలోగా ఈ మెయిల్ కి పంపిస్తారనీ, మిమ్మల్ని ప్రత్యేకంగా కోరుతున్నాం.

**email:bhuvanawards@gmail.com**

# ఉమ్మడి కుటుంబం

పి. వి. రామశర్మ
9490244344




**"ఏమోయ్! ఇటురా ఒక్కసారి. మన మనవలు మొగుడూ పెళ్ళాల ఆట ఎంచక్కా ఆడుకుంటున్నారో చూడు!" అని భార్యని పిలిచాడు సీతాపతి.**

**"ఛీ! మొగుడూపెళ్ళాల ఆట ఏంటండీ ఈ వయసునుండే? పట్టుమని ఎనిమిదేళ్ళు కూడా లేవు వాడికి, అయిదేళ్ళు దానికి. మీరు నాలుగు తగిలించక నన్నూ పిలిచి చూడమంటున్నారా?" అని పతి మీద ఎగిరింది పత్ని సీతాలక్ష్మి."**

"ఛీ ఏమిటి? నువ్వనుకున్న ఆ ఆట కాదు. ఇప్పుడు నువ్వు నామీద ఎగిరినట్టే... మొగుడూపెళ్ళాలు అసలెలా ఉంటారో అలాంటి 'కొట్లాటే' ఆడుకుంటున్నారు." అన్నాడు సీతాపతి చిలిపిగా భార్యని చూస్తూ.

"ఓహ్! అయితే ఓకే... బావ మరదలు వరసేగా... ఆడుకోనీండి! అదే కొట్...లాడుకొనీండి..." అంది సీతాలక్ష్మి.




గత సంవత్సరపు ముచ్చట ఇది.

2020 మార్చ్ నెల కరోనా ఉధృతి, ఆ తర్వాతి లాక్ డౌన్ వల్ల, అప్పట్లో అన్నీ సాఫ్ట్‌వేర్ కంపెనీలు, ఆఫీసులు, స్కూళ్ళు నిరవధికంగా మూత బడడంతో వలస కూలీలు నడకదారితో వాళ్ళ ఊళ్ళకి, ఉద్యోగస్తులు స్వంత వాహనల్లో వాళ్ళ ఊర్లకి... చేరుకున్న వరస వలస కార్యక్రమాల్లో సీతాపతి కొడుకు కూడా కుటుంబంతో సహా తన కారు డ్రైవ్ చేసుకుంటూ... చెక్‌పోస్ట్ ఆటంకాలు, అవస్థలు ఎదుర్కొని అతికష్టమ్మీద అమ్మ నాన్నల దగ్గరికి వచ్చేశాడు.

ఎప్పుడు అడిగినా శలవులు లేవని, ఆ ఊర్లో బోర్ అని సాకులు చెప్పే కొడుకు, కోడలు ఇప్పుడు కూతురుతో సహా వచ్చి...

"ఎన్నాళ్ళో తెలీని కొన్నాళ్లు ఉండిపోతాం!" అనేసరికి ఇన్నాళ్ళకి ఇల్లు పిల్లల్తో కళకళ లాడుతుందని సీతాపతి దంపతులు బోల్డు ఆనందపడిపోయారు.

కొడుకు, కోడలు చెరో లాప్‌టాప్ పుచ్చుకు, ఉన్న మూడు గదుల్లో చెరో రెండు గదులు పంచుకుని అందులో దూరి, ఉద్యోగాలు చేసు కుంటుంటే... అయిదేళ్ళ మనవరాలితో మిగిలిన చిన్న గదిలో సీతా పతి, సీతాలక్ష్మి కాలక్షేపం చేయసాగారు.

అన్నట్టు, కోడలు ఇన్నాళ్ళకి ఇంటికొచ్చినా, ఇంటిపట్టు ఉద్యోగం (అదే వర్క్ ఫ్రమ్ హోమ్) తో బిజీగా ఉండడంతో కొడుకు కోడలికి బెడ్ కాఫీ, బెడ్ భోజనాలతో సహా సకల చాకిరీ అదనం అయింది సీతాలక్ష్మికి.

అయినా వాళ్ళు ఇంటిపట్టునే ఉంటున్నారు అనే ఆనందంలో అదేం పట్టించుకోలేదు ఆవిడ.

ఇదిలా సా....గు..తూండగానే, కూతురు తన ఏడేళ్ళ కొడుకుతో సహా అదే కరోనా సాకుతో దిగబడింది.

"ఇదేంటే! నువ్వు రూలు ప్రకారం మీ ఆయన్తో మీ అత్తారింట్లో కదా ఉండాలి? ఆయనక్కడ, నువ్విక్కడ ఏంటీ! అసలీ కరోనా టైమ్‌లో నువ్వెలా రాగలిగావు? వాళ్లెలా పంపగలిగారు?" అనడిగితే...

ఓసారి భోరుమని... "వాళ్ళు పంపుతారేం టమ్మా? అక్కడ చాకిరీ చేయలేక నేనే వచ్చేశా!" అంది కూతురు గట్టిగా ముక్కు చీది.

"పోన్లే గానీ... ఇక్కడ చీదకు. నీకేం కరోనా ఉందో ఏమో! సర్లే!... ఇంతకీ మీ అత్తగారు రానిచ్చారుటే!" అని కూపీ లాగింది.

"నువ్వే అనేదానివి కదమ్మా! "అమ్మ అంద రిదీ! అత్త కొందరిదీ! అని. అందుకే అమ్మ దగ్గరికొచ్చేశా!..." అంది ఆ కూతురు అమ్మ ఒడిలో గారాలు పోతూ.

ఆ మాటకి మురిసిపోయి... "నా తల్లే!... నేనంటే ఎంత ప్రేమే." అని మురిసిపోయింది.

అంతలోనే రోజూ కొడుకుతో పాటు, కోడ లికీ తను చేస్తున్న చాకిరీ గుర్తొచ్చి–

"అవునే మీ వదిన కూడా నీలాగే అనుకుం టోందేమోనే! నాకే సాయం చెయ్యకపోగా, ఒకటే చాకిరీ నాచేత చేయించుకుంటోంది." అని తానూ భోరుమంది.

"పోన్లేమ్మా! వదినకి ఉద్యోగం ఉందికదా! నాకేమీ ఉద్యోగం లేక, మా అత్తగారు నన్ను తెగ వాడేసుకుంటుంటే భరించలేక వచ్చేశా. నా నస మా ఆయన భరించలేక... నన్ను పుట్టింటికి పోతే పో అనేశారు. ఆయనకి వాళ్ళమ్మ ఇంట్లో జరుగుబాటు బానే ఉందిగా మరి!" అందా కూతురు ఉడుక్కుంటూ.

ఇక ఉన్న ఒక్క గదీ కూతురుకి ఇచ్చేసి, సీతాపతి, పత్నీ హాల్లోకి మారారు... మడత మంచాలు వేసుకుని.


వచ్చిన పావుగంటలోనే సీతాపతి మన వడు, మనవరాలు బాగా కలిసిపోయి... ఎంచక్కా ఆటపాటల్లో మునిగిపోయారు.


అదిగో అలాంటి ఎన్నో ఆటల్లోంచే... ఎప్పుడూ దొమ్ములాడుకునే తన అమ్మానాన్నల నుండి నేర్చుకున్న అమ్మానాన్న ఆట బావా మరదలు ఆడడం మొదలెట్టి, తాతగారి కంట పడ్డారన్నమాట.

✦ ✦ ✦

కొన్నినెలలలా కరోన వార్తలు వింటూ, ఎవరి పనుల్లో వాళ్ళు బిజీగా కాలక్షేపం చేస్తుండగా... కాస్త కరోనా తీవ్రత తగ్గి... ఎవరిళ్ళకి వాళ్ళు వెళ్లిపోదాం అని అనుకుని, సీతాపతి కొడుకు కోడలు వాళ్ళ కంపెనీలకి ఫోన్ చేసి ఇంక వచ్చేయవచ్చా అనడిగితే.. వాళ్ళు–

"ఒద్దొద్దు! ఇదే బాగుంది... ఇలా కొంప ల్లోంచే పని చేసుకోండి... అందరూ ఇలా కొంపల్లోంచే పని చేసుకుంటున్నా, మన బిజినెస్ లెస్ కాలేదు, లాస్ కాలేదు, పైగా బిజీ తగ్గలేదు. ఈ చిన్న టెక్నిక్ అర్ధం కాక, ఇన్నాళ్ళు మేం అంతంత ఆ పెద్ద పెద్ద ఆ బిల్డిం గులు కోట్లకొద్దీ డబ్బు తగలేసి కట్టించి, నష్టపోయాం.






పైగా వాటిని, వాటి చుట్టూ ఉన్న గార్డెన్స్‌ని మెయింటెన్ చేయలేక చచ్చేవాళ్లం. అసలు కరెంట్ బిల్లే కొన్ని లక్షలు తగ్గింది. ఇప్పుడు వాటిని వేరేవాళ్ళకి అమ్మేద్దాం అనుకుంటున్నాం. ఓ చిన్న త్రిబుల్ బెడ్ రూమ్ ఇల్లు కొని అందులో మన అడ్మిన్ ఆఫీస్ పెట్టుకుని, ఇలా వర్క్ ఫ్రమ్ హోమ్ కానిచ్చేస్తే సరి అని అనుకుంటున్నాం... మరంచేత మీరు ఈ వూరు వచ్చేసినా, మీ ఇంట్లోనే ఉండి పని చేసినా మాకేం అభ్యంతరం లేదు!" అని సెలవిచ్చారు.

దాంతో– "చచ్చాం రా బాబు!... ఇలా ఎన్నాళ్లు మరీ అమ్మా నాన్నల(అత్తా మామ) దగ్గరే ఉండిపోతాం! మనూరు వెళ్లిపోతే మన ప్రైవసీ, మన కాలక్షేపం మనకుంటుంది..." అనుకుని, పైకి చెప్పకుండా...

"నాన్నా! కరోన తగ్గిపోయింది కదా!... ఇంక మా వూరు వెళ్లిపోవాలి. మా కంపెనీల నుండి వచ్చేయమని కాల్స్ వస్తున్నాయ్!" అని చెప్పి బయటపడ్డారు.

ఇంక అమ్మానాన్నల దగ్గర ఉండి ఉండి బోర్ కొట్టి, కూతురు కూడా మెల్లిగా జంప్ అయిపోయింది.

"బ్రతుకు జీవుడా!! కొడుకు కోడలు... మనవల ముచ్చట తీరింది... ముఖ్యంగా అంతులేని చాకిరీ తప్పింది! పూర్వకాలపు ఉమ్మడి కుటుంబంలా ఉండే రోజులు కావు ఇవి. కోడలూ ఉద్యోగస్తురాలే! ఇంక మాకు ఇంట్లో ఏం సాయం చేస్తుంది!? చెయ్యలేదను కోవడం తప్పు!" మనసులో సీతాపతి, సీతాలక్ష్మి ఆనందించి... "అయ్యో! మూన్నాళ్ల ముచ్చటలాగా ఇలా వచ్చి అలా వెళ్లిపోతారేం రా!?... పోన్లే! ఉద్యోగాలున్నాయాయే! మీరు మాత్రమేం చేస్తారు!? జాగ్రత్తగా వెళ్లిరండి... అప్పుడప్పుడు వస్తూం డండి!" అని సాగనంపి ఊపిరి పీల్చుకున్నారు.

# బొమ్మర్షి బాపు జయంతి వేడుకలు




**డిశంబర్,15** బాపుగారి పుట్టినరోజు సందర్భంగా **బాపు–రమణ–బాలు కళాపీఠం** ఆధ్వర్యంలో **బొమ్మర్షి బాపు జయంతి వేడుకలు** గుంటూరు హిందూ ఫార్మసీ కళాశాల ప్రాంగణంలో జరిగాయి.

ఈ సందర్భంగా డాక్టర్ రమణ యశస్వి రచించిన 'మా గణపవరం కథలు' పుస్తకాన్ని శాసనసభ ఉపసభాపతి శ్రీకోన రఘుపతి ఆవిష్కరించారు. **బాపు జీవితకాల సాధన పురస్కారాన్ని** అజోవిభో కందాళం ఫౌండేషన్ అధ్యక్షులు ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణగారికి, సాహితీవేత్త, మొవ్వా ఉషాద్రిపతికి ప్రదానం చేశారు.

**బొమ్మర్షి బాపు ఆర్ట్ డైరెక్టర్ పురస్కారం** కడలి సురేష్‌కు, యల్లపు కళాసాగర్‌కు అందజేశారు.

సభలో అరసం జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ, సాహితీవేత్తలు, గోపరాజు నారాయణ, ముళ్ళపూడి వెంకటప్రసాద్, బలభద్రపాత్రుని ఉదయ్‌శంకర్, దుగ్గరాజు శ్రీనివాసరావు, సుబ్బారావు, పెనుమాక నాగేశ్వరరావు, బీజేపీ నాయకులు జూపూడి రంగరాజు పాల్గొన్నారు.

# వెర్రి మాలోకం



పి. ప్రియాంక

*Cartoons: Nagisetty*




"ఈ కారు బాగా స్పీడ్‌గా పోతుంది సార్! విజయవాడ నుండి ముంబై వెళ్ళాలంటే దీన్లో కేవలం ఐదుగంటల్లో వెళ్ళచ్చు!" మాలోకంతో చెప్పాడు కంపెనీ ప్రమోటర్.

"బాగానే ఉంది కానీ... నాకు మాత్రం వద్దు! ఈ కారు కోసం ఇప్పుడు నేను ముంబై ఎందుకు వెళ్ళాలి?" అన్నాడు మాలోకం!



ఎట్టకేలకు ఓ కారు కొన్నాడు మాలోకం.

షికారుకని భార్యతో చెప్పి వెళ్ళాడు.

ఒక రోజు గడిచింది...

రెండవ రోజు గడిచింది....

మాలోకం ఇంటికి చేరలేదు.

నాల్గవ రోజు ఆ కారు కంపెనీ వాళ్ళను తిడుతూ ఇంట్లోకి వచ్చాడు మాలోకం.

"ఛీ! ఛీ!! వెధవ కార్ల కంపెనీ... ముందుకు వెళ్ళడానికి మూడు గేర్లు పెట్టి.... వెనక్కి రావడానికి మాత్రం ఒకటే గేరు పెట్టారు!!"



మాలోకం ఒకసారి హైదరాబాద్‌కి ఎస్.టి.డి చేయాల్సొచ్చింది.

తక్కువ రేటుకి ఫోన్ ఎలా చేయాలా అని ఆలోచించి... చించి... హైదరాబాద్ వెళ్ళి ఆ నెంబర్‌కి లోకల్ కాల్ చేశాడు



కోపంగా రాజేష్ చెంపమీద చాచిపెట్టి లెంపకాయ కొట్టాడు మాలోకం.

రాజేష్ కోర్టులో కేసు వేశాడు.

"నువ్వు రాజేష్‌ని పబ్లిగ్గా లెంపకాయ కొట్టడం నేరం. అందుకు నీకు యాభై రూపాయలు జరిమానా విధిస్తున్నాను." జడ్జి తీర్పు ఇచ్చారు.

ఫైన్ కట్టడానికి పర్స్ తెరిచాడు మాలోకం.

వందరూపాయల కాగితం ఒక్కటే ఉంది. ఎవరి దగ్గరా చిల్లర లేదన్నారు.

దీర్ఘంగా ఆలోచించి రాజేష్ దగ్గరకు వెళ్ళి– ఛెళ్ళున మరో చెంపమీద వాయించి– "ఇదిగో వందరూపాయలు తీసుకో!" అని చెప్పి బయటకు నడిచాడు మాలోకం.



"సార్! ఈ షర్టు క్లాత్ తీసుకోండి. అస్సలు చినగదు!" అన్నాడు సేల్స్‌బోయ్.

"క్లాత్ చాలా బాగుంది కానీ వద్దులే..." అన్నాడు మాలోకం.

"ఎందుకు వద్దు? రేటు కూడా ఎక్కువ కాదు!... తీసుకోండి సార్!"

"రేటు సంగతి కాదు కానీ నాకు రెండు మీటర్లు చాలు. చినగదంటున్నావ్ కదా! ఎలా ఇస్తావ్ మరీ!" అడిగాడు మాలోకం.



మాలోకం అతని స్నేహితున్ని అడిగాడు–

"సూయాజ్ కాలువ పేరు విన్నావా?"


"విన్నాను."

"మానాన్నే దాన్ని తవ్వించాడు." గొప్పగా చెప్పాడు మాలోకం.

"నువ్వు 'డెడ్ సీ' పేరు విన్నావా?"

"విన్నాను." చెప్పాడు మాలోకం.

"దాన్ని చంపింది మా నాన్నే!" గొప్పగా చెప్పాడా స్నేహితుడు.




"వెల్‌కం... వెల్‌కం... పెళ్ళైన వారంలోనే హనీమూన్‌కు ఊటీ వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. ఊటీలో కొత్త దంపతులు బాగా ఎంజాయ్ చేయవచ్చు!" ఆహ్వానిస్తూ అన్నాడు మాలోకం చిన్ననాటి స్నేహితుడు కిరణ్.


"అవునూ... ఇంతకీ నీ భార్య ఏది?"

"తానింతకు ముందే ఊటీ చూసేసిందట! అందుకని తను సిమ్లా వెళ్ళింది నేను ఊటికి వచ్చాను." చెప్పాడు మాలోకం!

# గుళ్ళపల్లి అరుణకుమారి స్మారక కార్టూన్ పోటీ ఫలితాలు


## 2022







**మొదటి బహుమతి**

**రూ. 3,500/-లు**
**గెలుపొందిన కార్టూన్.**
**కార్టూనిస్ట్-రావు.ఆర్.ఎస్**



**రెండవ బహుమతి**

**రూ. 2,500/-లు**
**గెలుపొందిన కార్టూన్.**
**కార్టూనిస్ట్-గోపాలకృష్ణ**






**మూడవ బహుమతి**

**రూ. 1,500/-లు**
**గెలుపొందిన కార్టూన్.**
**కార్టూనిస్ట్-**
**ఎస్.వి.రమణ(అరుణ్)**


# ప్రత్యేక జ్యూరీ బహుమతులు పొందిన 5 కార్టూన్లు


## ఒకో కార్టూన్‌కి రూ.500/-లు నగదు బహుమతి








**యనమండ్ర సుబ్రహ్మణ్య శాస్త్రి, వెంకటలక్ష్మీ స్మారక పురస్కారం-2022**

**ప్రముఖ సీనియర్ కార్టూనిస్ట్**
**శ్రీ బాచి గారికి**
**అభినందన పూర్వక సత్కారం**



ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీ దాస్ గారి **శ్రీమతి గుళ్ళపల్లి అరుణ కుమారిగారి స్మారకార్థం** వారి కుమార్తెలు శ్రీమతి స్పందన, శ్రీమతి సునీలలునిర్వహించిన ఈ కార్టూన్ పోటీలో పాల్గొన్న కార్టూనిస్ట్ మిత్రులందరికీ అభినందనలు. విజేతలకు శుభాకాంక్షలు.

-సంపాదకులు

# తర్కారావు కథలు



గంగాధర్ వడ్లమన్నాటి-9908445969

## బ్యాడ్ లక్

**తర్కారావు ప్రింటింగు ప్రెస్సు ఓనరు. జీతం పెంచమని అతని కింద పనిచేసే సుబ్బారావు ఎప్పుడొచ్చినా... అతనికి ఓ కథ చెప్పి... దాని ముగింపు చెప్తే జీతం పెంచుతానంటుంటాడు. ఇప్పుడు కూడా ఓ కథ చెప్పడం ప్రారంభించడంతో... సుబ్బారావు వినసాగాడు-**

ఒకసారి వెంగళరావు బైక్ మీద వెళ్తున్నాడు.

ఇంతలో ఒకతను ఆపి, అటు వెళ్ళవద్దనీ, పోలీసులు బైక్ ఆపి క్షుణ్ణంగా అన్ని పేపర్లూ పరిశీలిస్తున్నారనీ, కొందరు పోలీసులు ఏదో వంకతో చలానా రాసే ప్రమాదం ఉంది కనుక, ఈ పక్క సందులోంచి వెళ్ళిపోండని నచ్చజెప్పాడు.

డాక్యుమెంట్లు,హెల్మెట్ లేని వాళ్ళూ , రాంగ్ రూట్లో వెళ్ళేవాళ్ళూ భయపడాలి కానీ, అన్నీ ఉన్న తనకి ఆ భయం లేదంటూ బైక్‌తో ముందుకు దూసుకుపోయాడు.

ఇందాకతను చెప్పినట్టుగానే అక్కడున్న పోలీసుల్లో ఒక పోలీసు వెంగళరావు బైక్ ఆపాడు.

అతను ఆపీ, ఆపగానే కాస్త గర్వంగా తన డాక్యుమెంట్ల కవర్ తీసి అతని చేతిలో పెట్టి, హుషారుగా చిన్న నవ్వు నవ్వాడు.

ఆ ట్రాఫిక్ పోలీసు, అన్నీ చూసి-"ఈ డాక్యుమెంట్లు...' అంటూ అతని వంక సందేహంగా చూసాడు.

అవన్నీ తనవేననీ, కావాలంటే, ఆధార్, పేన్ కార్డ్‌తో సరి చూడమని వాటిని కూడా తీసి చూపాడు.

మరోసారి వాటిని చూసిన పోలీసు... ఆ డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్స్, సీబుక్ అన్నీ వెంగళరావ్వేననీ, అలానే అవి కరెక్ట్‌గానే ఉన్నాయంటూనే వెయ్యిరూపాయిలకి ఫైన్ రాసేసాడు.

దాంతో వెంగళరావ్ ఆశ్చర్యపోతూ...

అన్నీ సరిగా ఉంటే ఫైన్ ఎందుకు రాసారంటూ దేబ్యపు మొహంతో అడిగాడు.

దానికా పోలీసు, 'ఇలా బైక్ పై రోడ్డు మీదకి రావడమే మీరు చేసిన తప్పు!' అంటూ గదమాయించాడు.

దాంతో తెల్లమొహం వేసిన వెంగళరావ్, మారు మాట్లాడకుండా సారీ అంటూ ఫైన్ కట్టేసాడు.


"ఇప్పుడు చెప్పు... అతనికి హెల్మెట్తో సహా అన్ని డాక్యుమెంట్లు ఉన్నాయి. పైగా ఓవర్ స్పీడ్ కూడా కాదు. అయినా సరే, సారీ చెప్పి మరీ ఫైన్ ఎందుకు కట్టాడు!" అడిగాడు తర్కారావు.

"చాలా సింపుల్ సార్! పాత చలానాలు ఏమైనా అతని పేరుమీద ఉండి ఉండొచ్చు!" చెప్పాడు సుబ్బారావు నమ్మకంగా.

"కాదు తమరి బొంద! ఒకవేళ అలాంటి పాత చలానాలు ఉంటే, ఇందాకే పక్క సందులోంచి పోయేవాడు కదా!... కాబట్టి నువ్ చెప్పిన జవాబు తప్పు.

అతను చూపినవి అతని కారు డాక్యుమెంట్లు....అంటే కార్ డ్రైవింగ్ లైసెన్సూ, కార్ ఇన్సూరెన్సూ వగైరా అన్నమాట. రెండూ ఒకేలాంటి కవర్లు కావడంతో, పొరపాటున కార్లో పెట్టాల్సిన డాక్యుమెంట్ల కవర్‌ని బైక్‌లో పెట్టేసాడన్నమాట.... దాంతో ఆ ట్రాఫిక్ పోలీస్, కార్ డాక్యుమెంట్లు పెట్టుకుని బైక్‌తో రోడ్డుపైకి రావడమే అతను చేసిన తప్పు అని చెప్పాడని అర్థం చేసుకుని, సారీ చెప్పి ఫైన్ కట్టేసాడు. అదీ అసలు సంగతి... నువ్వు కనీసం దగ్గరగా కూడా చెప్పలేకపోయావు. కనుక, ఈ సారి కూడా నీ జీతం పెంచడం జరగదు" అని తర్కారావ్ చెప్పడంతో...

"మీ తర్కం మీదే కానీ, నా తరపు అర్థం చేసుకోరు కదా!" అనుకుంటూ,అక్కడినుండి కదిలాడు సుబ్బారావు.



హాస్యానందం

# చక్కెర 'కేళి'



**రామ్‌కుమార్స్ డయాబెటిస్ అకాడమీ & డాక్టర్స్ స్మైల్‌క్లబ్, గుంటూరు వారు నిర్వహించిన కార్టూన్ & కవితల పోటీలో బహుమతి పొందిన కవితలు, కార్టూన్లతో అనుబంధం.**



**అందరికీ నమస్కారం.**

హాస్యానందం మరియు డాక్టర్ రామ్ కుమార్ అకాడమీ, గుంటూరు వారి డయాబెటిస్ కార్టూన్లు మరియు హాస్య కవితల పోటీలో పాల్గొన్న కార్టూనిస్టులకు, కవులకు కవయిత్రులకు అభినందనలు.

ఈ పోటీకి దేశ విదేశల నుండి స్పందన విశేషంగా లభించింది. దానికి మీ అందరికీ ధన్యవాదాలు.

నవ్వు నాలుగు విధాల రైటు. హాస్యం ద్వారా మనం ఇచ్చే మెసేజ్ ఆలోచింపజేస్తే బాగా గుర్తుండిపోతుంది. మీ అందరి కృషి వల్ల అనేక మంది పాఠకులకు డయాబెటిస్ మీద అవగాహన వచ్చి అందరూ ఆరోగ్యవంతంగా మనుగడ సాగిస్తారు.

మనం ఇంతకు ముందు చేసిన పోటీలను డయాబెటిస్ పరిశోధనలో ప్రముఖ సంస్థ Research society for study of diabetes in India RSSDI, షుగర్ వ్యాధి అవగాహనలో **బెస్ట్ ఇన్నోవేషన్ అవార్డు** ఇచ్చింది. **ఈ అవార్డు మీ అందరికీ అంకితం.**

ఈ అవకాశాన్ని కల్పించిన హాస్యానందం రాము గారికి అభినందనలు. రానున్న కాలంలో మరిన్ని వినూత్న పోటీలలో అందరూ పాల్గొని డయాబెటిస్ అవేర్‌నెస్‌కి కృషి చేయాలని కోరుతూ...

**-డాక్టర్ రామకుమార్, డాక్టర్ కమల & డయాబెటిస్ స్మైల్ క్లబ్‌మెంబర్స్ గుంటూరు**

## న్యాయ నిర్ణేతలు

### కార్టూన్లు



డా.సాయికిరణ్
Psychiatrist



డా.వి.కమల
Dentist



డా.వి.వి.రామకుమార్
Diabetologist and Geletologist.

### కవితలు



డా.కె.శ్రీనివాస రెడ్డి
Cardiologist



డా.యశస్వి రమణ
Orthopaedician





డా.వి.వి.రామకుమార్
Diabetologist and Geletologist.

## బహుమతి పొందిన కార్టూన్లు


వైద్య వృత్తిలో నిబద్ధతతో సేవ చేస్తూనే... ప్రజల్లో మధుమేహం పట్ల అవగాహన కల్పించేందుకు ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్న **డాక్టర్ రామకుమార్ గారికి** అభినందన పూర్వక నమస్కారములు.
నీతులతో కాకుండా మనోరంజకంగా చెబిత ఏ విషయమైనా అందరికీ చేరువవుతుందని నమ్మి, హాస్యమే సరైనా మార్గమని నిర్ణయించి–
**డాక్టర్స్ స్మైల్ క్లబ్** స్థాపించి, ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.
ఈ ప్రయాణంలో గత నాలుగు సంవత్సరాల నుండి హాస్యానందంతో కలిసి కార్టూన్లు, మినీ కథలు, పేరడీ పాటల పోటీలు నిర్వహించారు. ఈ యేడాది నిర్వహించిన కార్టూన్లు, కవితల పోటీలకు అనూహ్యమైన స్పందన వచ్చింది. మంచి మంచి కార్టూన్లు, కవితలు వచ్చాయి. అందరికీ అభినందనలు. విజేతలకు శుభాకాంక్షలు.
అయితే 'షుగర్' ఉన్నవారికి భయపెట్టడం గానీ, కించ పరచడంగానీ చేయకుండా వ్యాధి పట్ల అవగాహన కలిగించి, ధ్యైర్యంగా, ప్రశాంతంగా జీవనం కొనసాగేటట్లు ఈ కార్టూన్లు, కవితలు ఉండాలని నిర్ణయించిన నిబంధనలకు అనుగుణంగా బహుమతులు ఇవ్వడం జరిగాయి.
తమ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన ప్రముఖ డాక్టర్లకు కృతజ్ఞతలు.
ఆరోగ్యకరమైన సమాజం కోసం డాక్టర్ రామకుమార్ గారు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు నిజంగా అభినందనీయం. ఆయన ముందు మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో వ్యాధి పట్ల అవగాహన కల్పించడంలో సఫలీకృతం కావాలని హాస్యానందం కోరుకుంటోంది.


–రాము.పి, ఎడిటర్




## బహుమతి పొందిన కార్టూన్లు
















# బహుమతి పొందిన కార్టూన్లు



చక్కెర 'కేళి'
బహుమతి పొందిన కవితలు

## నిత్య నినాదం

మధుమేహం అంటే
ఎందుకు భయం?
ముందుగా గుర్తిస్తే
నివారణ అతి సులభం!
ఆదమరచి ఉన్నావంటే
కళ్ళనుండి కాళ్ళ దాకా
గుండె నుండి కిడ్నీ వరకు
ఏవీ దక్కవని తెలుసుకో
ఆహారం, వ్యాయామం
నిత్యం గుర్తుకు రావాలి
అపోహలు విడనాడి
కనిపించని ఉపద్రవంపై
నియంత్రణ సాధించాలి
చైతన్యంతో అడుగేసి
మధుమేహాన్ని జయించాలి
'మధుమేహ నియంత్రణ'
నీ నిత్య 'నినాదం' కావాలి!!

**–డాక్టర్ రావెళ్ల, విజయవాడ,9949330596**

## ఎందుకు నీకంత పొగరు?

షుగరు... షుగరు...
ఎందుకు నీకంత పొగరు?
నిందుతున్నారనా నీ సన్నిహితులు ఉన్న ప్రతీ నగరు?
తినిపిస్తావనా నీతో పయనించే వారితో ఇష్టం లేకున్నా వగరు?
ఒక్కసారి నీ బండి ఎక్కితే ఎప్పటికీ దిగరు!
కనుక చెప్పమ్మా...
ఏ వయస్సు వారు నీతో స్నేహానికి తగరు...
మొదలు పెడితే మందులు
నీ కోసం తీసుకోకుండా ఆగరు!
చేస్తారు కసరత్తులు తెచ్చుకునేందుకు ఇష్టమైన ఫిగరు
మము కనికరించి కంట్రోల్‌లో ఉండవమ్మా షుగరు...
జీవించేస్తాము మిగిలిన జీవితమంతా
నిన్ను కాచుకుంటూ బే ఫికరు!

**–డాక్టర్ శివబాలాజి మువ్వల, విశాఖపట్నం**
**9182115632**

చక్కెర 'కేళి'
బహుమతి పొందిన కవితలు

## తీపి కబుర్లు

ముల్లోక సంచారిగా తిరిగే
నారదులవారు చెప్పిన
తీపి కబుర్లివి...
పచ్చి మట్టికుండలు
ఒట్టి చప్పిడి ముంతలు
పుటం పెట్టి కాల్చినపుడవి
చల్లని నీటి నిల్వలు
కష్టే ఫలే అన్నారు.
నడక బెస్టని ఆరోగ్య లిస్టులో
ఫస్టు చేర్చమన్నారు.
నలుడు నడిచీ,
భీముడు బరువులెత్తి,
నిండు నూరేళ్లు జీవించారట.
పరోటా కుర్మాలూ
కూరలతో చేసిన కూటులు
మేలన్నారు!
వ్యాపకాలకు వేపకాయంత
విరామం ప్రకటిస్తే
సుఖనిద్ర సొంతమన్నారు.
యోగా గొప్ప యోగమని
ఒంటి ముక్కుతో గాలిని
పీల్చి వదిలిన మునులంతా
అపమృత్యు భయాన్ని
ఛీ పొమ్మన్నారట
పురాణ పురుషుల్లా కాకపోయినా
మానవమాత్రుల్లా మనగలగాలన్నా
సరైన భోజన వేళలు, మితాహారం,
నిర్ణీత వ్యాయామం...
తీపి వ్యాధిని తరిమికొట్టే
తీరైన చిట్కాలని పేర్కొన్నారు.
పోలా!... అదిరిపోలా!
పాటిస్తే పోలా!!

-గొర్తి వాణిశ్రీనివాస్, విశాఖపట్నం,
9441345651

## చక్కెర 'కేళి'

బాబు బోర్లపడిన బొబ్బట్లనుచు
బుడి బుడి అడుగులువేసిన అరిసెలనుచు
పారాడినచో పాయసమనుచు
నడుమ నడుమ వివాహభోజనమనుచు
ప్రమోషను వేళ మిఠాయిలనుచు
అనేకానేక కార్యముల కలియబడి
పిండివంటలు దండిగా మింగుచు పోయిన
కొవ్వు బలిసి కాదే నీ బతుకు మసి
మెలమెల్లగ మాటు వేసి
కాలేయమునే కాటువేసి
నీ జవసత్వముల తాటతీసి
చుక్కలు చూపి ఆడదె, రక్కసి చక్కెర 'కేళి'!!
మాటలు వేయేలా?
ఆటలాడు అలసిపోయేలా...
వళ్ళు పెంచనేల... వళ్ళు వంచి కష్టించునిల
జిహ్వనుకాదు జీవితమును చేయి మధురిమ
చక్కెర మోహమున పడి
జారి పడకు మధుమేహమున!
జబ్బును జయించి చేరు స్మైలు క్లబ్బున!!

-వర్చస్వి, హైదరాబాద్,
99483 56626

చక్కెర 'కేళి'
బహుమతి పొందిన కవితలు

## చక్కెరతో జర భద్రం... బీ కేర్ ఫుల్ బ్రదరూ!

**మా**యదారి రోగమండీ బాబూ ఈ మధుమేహం !
అది నిన్ను కమ్ముకోకముందే మేలుకో... పారా హుషార్ !!
'హెరిడిటరీగా వస్తేనో?... అఫ్ కోర్స్ దెన్ యూ ఆర్ హెల్ప్ లెస్!
వేరే గానూ అది నిన్ను అంటుకోవచ్చునంట...సో...బీ కేర్ ఫుల్ !
గంటల తరబడి కూర్చుంటావా... అయితే షుగర్‌కి స్వాగతం పలికినట్లే !!
డెయిలీ వ్యాయామం చేయనంటావా...డయాబెటిస్‌కి డోర్ తెరిచినట్లే !!!
అస్తవ్యస్త జీవన విధానాలు, వేళా పాళా లేని ఆహారపుటలవాట్లు...
పోషకాలు లేని భోజనాలు, లొట్టలేసుకుంటూ లాగించే జంక్ ఫుడ్సు...
కర్రీ, హర్రీ, వర్రీ...ఇవేగా అన్ని అనర్థాలకు మూలం! సో బెటర్ బీ కూల్ బ్రదర్!
మస్తుగుందని సిగరెట్లు, స్టెరాయిడ్లు అతిగా వాడావా... డయాబెటీసాయ స్వాహా!
జాగ్రత్తలు తీసుకుంటే చక్కెరవ్యాధి పలాయనం... ఇది ముమ్మాటికీ నిజం !!
అనువంశికంగా సంక్రమించిందా! ఇట్స్ ఓకే ... అతిగా బెంబేలు పడకు!
చక్కెరపై అవగాహన పెంచుకో... నీ అనుభవాలను ఇతర రోగులతో పంచుకో !
రోజూ వ్యాయామం, గుండె, నరాలు, పాదాలు, కిడ్నీల పీరియాడిక్ పరీక్షలు...
సరైన సమయానికి మందులు, ఇన్సులిన్‌ల సేవనం, జీవన శైలి మార్పులు...
తెల్లన్నం, పంచదార, కార్బో హైడ్రేట్లు, ధాన్యాలు... వీటి బదులు పీచు పదార్థాలు...
ఇవేనండీ బాబూ... చక్కెరవ్యాధిని తరిమి కొట్టడానికి తారక మంత్రాలు!
తీపి పదార్థాలు, ఐస్ క్రీములు, వేపుళ్ళు, గుడ్లు, మాంసం, పిజ్జా, బర్గర్లు ...
వీటికి నో చెబితే చక్కెర వ్యాధికి చెక్ పెట్టేసినట్లే ! అందుకే నేనంటాను...
మధుమేహాన్ని ప్రణాళికతో పడగొట్టు!... సుఖసంతోషాలకు స్వాగతం పలుకు !!

**– కోరుకొండ వెంకటేశ్వర రావు, విశాఖపట్నం, 9505747932**

## మధు 'గీత'

**మ**ధుమేహం వచ్చిందని కలత పడకు ఎప్పుడూ
అలవాట్లని అదుపుజేసి ఆడేసేయ్ చెడు గుడు!
నడకన్నది ఆరోగ్యపు బ్యాంకులోన డిపాజిట్
ప్రతి రోజూ వేస్తే అది కడకు నీకు జాక్ పాట్!
మందులతో వ్యాధినింక అదుపులోన వుంచెయ్
మనశ్శాంతితోన దాని మూలాలను తుంచెయ్!
ఎందుకిన్ని పరుగులు? దేనికోసమింత స్ట్రెస్?
ఇంత ఉరుకులాట వుంటే ఇక ఆనందపు బస్సు మిస్!
అందమైంది జీవితం– ఆగి దాన్ని చూసుకో
ఒత్తిడంత మూట గట్టి ఆఫీసులో దాచుకో!
తీపినెపుడు తిన వద్దని ఎవరు మనతో పలికింది?
షడ్రుచులూ వుండాలని ఉగాది పచ్చడంటుంది!
నియమితమగు ఆహారం క్రమంతోన వ్యాయామం
మందూ దమ్మూ సోకని ఆరోగ్యపు సోపానం!
షుగర్ వ్యాధి నుంచుతుంది నూరామడ దూరం
తెలుసు కదా ఆరోగ్యం మనకు మహా భాగ్యం!
ప్రతి రోజూ పసి వాళ్లై నవ్వుకోండి హాయిగా
జీవితాలు సాగిపోవు హెల్తీగా తీయగా!

**–ఎన్.పి. శ్రీనివాసరావు,అక్లాండు, న్యూజిలాండు**

చక్కెర 'కేళి'
బహుమతి పొందిన కవితలు

## ఎక్కడ అనేదే ప్రశ్న?

చక్కెర ఉందేమోనని పిసినారి యూరిన్ పోసి,
చీమలు వస్తాయేమోనని పరీక్ష చేసేవాడు
ఎక్కువ చీమలొస్తే భయపడేవాడు!
వ్యాయామం, మందులు, ఆహారం,
పరిమితి పెట్టుకోవడం మంచిది
లేపోతే కిడ్నీ కన్ను మెదడు అన్నీ గోవిందా గోవిందా!
రక్తంలో షుగరు కేజీల్లో రోగం రాగం తీస్తుంటే
నకిలీ డాక్టర్ నిన్ను భయపెట్టి మరీ డబ్బు కొట్టేస్తాడు
మంచి డాక్టర్ నిన్ను గట్టు ఎక్కిస్తాడు!
మంచి డాక్టర్...
మంచి ఆహారం...
మంచి వ్యాయామం...
ఎక్కడ అనేదే ప్రశ్న?

**-గుడిమెట్ల గోపాలకృష్ణ, శ్రీకాకుళం.**

## సమరభేరి

మా తాత ఆచారి
మా నాయనకు ఇచ్చాడు...
వారసత్వం షుగర్ ఫ్యాక్టరీ!
నన్నూ వదలేదు ఆ మహమ్మారి
వారసత్వం అబ్బినా కాలేదు వర్రీ
ఐ డోంట్ కేర్ షుగర్ ఫ్యాక్టరీ!!
నడకే నా ఫ్యారీ
మిలెట్స్‌కే అలవాటు పడ్డాను మరి
ఏ కోసానా దిగులు లేదు సరే సరి
లైఫ్ స్పాన్ పై పెట్టాను గురి
పొందుతాను సలహాలు డాక్టర్ హరి
నా నిష్ఠకు వ్యాధి ఉంటుంది సరాసరి
చేదుమాత్రాల అలవాటుకు చేరి
ఆరోగ్యం పదిలంగా మారి
రెట్టించిన ఉత్సాహంతో
షుగర్ వ్యాధి పై మోగిస్తాను సమర భేరి
ఆనందంగా జీవిస్తాను వ్యాధిని మరచి మరీ!

**-గాదిరాజు రంగరాజు, చెరుకువాడ- 8790122275**

చక్కెర 'కేళి'
బహుమతి పొందిన కవితలు

## షుగర్ వ్యాధి హుష్.. కాకి

శరీరానికి పనిచెప్పని నేటి యువత
ఆహారం విషయంలో నియంత్రణ లేక
అధిక బరువు ఊబకాయంతో బాధపడుతూ
కంటిచూపు మందగించి కళ్ళద్దాలు ధరిస్తూ
మధుమేహం లక్షణాలు తెలుసుకోలేక
అంధత్వంతో చూపును కోల్పోతున్నారు.
వైద్యులను సంప్రదించటంలో నిర్లక్ష్యం చేసి
హృద్రోగాలు పక్షవాతాల బారిన పడుతున్నారు
కోవిడ్ నుంచి కోలుకున్న రోగులకు
రక్తంలో గ్లూకోజ్ స్థాయి పెరిగిపోయి
దయాబెటిస్ సోకే ముప్పు ఎక్కువ కనుక
ప్రయత్నించకుండానే బరువు కోల్పోవడం
అధికంగా ఆకలి దాహం ఒక్కసారిగా నీరసం
ఈ లక్షణాలు కనిపించినవారు భయపడక
చక్కెర వ్యాధి నిపుణులను సంప్రదించి
సలహాలు తీసుకుంటూ మందులు వేసుకుంటూ
కదలకుండా కూర్చునే జీవనశైలిని వదిలిపెట్టి
తీపిపదార్థాలు పానీయాలకు అడ్డుకట్ట కట్టి
ధూమపానానికి దూరంగా వ్యాయామానికి దగ్గరగా
అందరూ ప్రయత్నిస్తే షుగర్ వ్యాధి హుష్ కాకి!

-లయన్ కాకరపర్తి సుబ్రహ్మణ్యం, తెనాలి, 9848297711

## రోగం కాదు... శారీరక అపశృతి!

**అప్పుడు** నాకు నేనే పెట్టుకున్న మిఠాయిల పోటీ
పది గ్లాసుల పాయసం పందెం
మొదటి బహుమతి నాదే పట్టరాని ఆనందం!
**ఇప్పుడు** అతి దాహం, అతి నీరసం, ఒళ్ళు దురదలు, కళ్ళు మంటలు
గంటగంటకి బాత్రూం సందర్శనం
మిత్రులు మా ఫ్యాక్టరీలో చేరావన్నారు ఏదో భయం
భార్యామణి వైద్యుడికి వివరించింది
బ్లడ్‌టెస్ట్.....మొదటిర్యాంకు
అతిమూత్రం.....హయ్యర్ గ్రేడ్
కొలెస్ట్రాల్.... పైస్థాయి
రోగం కాదు...శారీరక అపశృతి అన్నారు.
ఉదయపు నడక, వ్యాయామం దివ్యౌషధం
ఆహార నియమాలే ముద్దు.
ఉప్పు చక్కెరలకు చెక్...మందు సిగరెట్లు బంద్
రక్షణ కవచం వేళకు మందులే!
అతి ఆలోచనలు అసలే వద్దు!
అవగాహనతో ధైర్యం కత్తిని ఝుళిపించా!
అపోహలను ఖండించి నిలబడ్డా
నియమాలతో శతృవును తరిమికొట్టా!
థాంక్స్ టు... వైద్యులు... ధైర్యానిచ్చే పెద్దలు!


-మాదుగుల రామకృష్ణ, విజయవాడ-9347164010


# ఇంకొన్ని గొప్ప కవితలు... కార్టూన్లు


## అలసత్వం వద్దు!


**మ**ధుమేహం మనపై దాడి చేసే ముందే జాగ్రత్త పడాలి!
దానికి అవకాశం ఇచ్చామంటే దాన్ని అదుపు చెయ్యడానికి
పడరాని పాట్లు పడాలి!!
మోతాదుకు మించి ఆహారం చెక్కర స్థాయి ఎదుగుదలకి కారణం!
మిత ఆహారంతో ముకుతాడు వేసేద్దాం!!
దంతాలను సంరక్షించుకో!
మధుమేహం రాకుండా చూసుకో!!
రోగ నిరోధక శక్తి పెంచుకో!
మనస్సు ప్రశాంతంగా ఉంచుకో!!
స్థూలకాయం రానీయకు!
దాన్ని తగ్గించుకోవడానికి అవస్థ పడకు!!
తరచూ మూత్ర విసర్జన మధుమేహానికి సూచనప్రాయం!
నిర్లక్ష్యం చేస్తే చూపుతుంది మూత్ర పిండాలపైన దాని ప్రభావం!!
సరైన నిద్ర, సమయానికి భోజనం ముఖ్యం!
రోజు వ్యాయామం, నడక ఆరోగ్యకరం!!
జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్, వేపుళ్ళకి ఉండాలి దూరం!
అప్పుడిక ఉండదు ఏ భయం!!
సరైన ఆహార నియమాలతో మధుమేహాన్ని జయిద్దాం!
అందరం ఆరోగ్యంతో జీవిద్దాం!!


**–ఎన్.ఆర్.కె.ఎస్.వి.మూర్తి, హైదరాబాద్, 8105712574**




# ఇంకొన్ని గొప్ప కవితలు... కార్టూన్లు

## దానికెంత పొగరు


దానికెంత పొగరు?
నా ఒంట్లోకి వచ్చింది ఆ షుగరు!
చేస్తున్నా నే రోజు మూడు కిలోమీటర్ల పరుగు
నాలో ఉండలేక అది క్షణక్షణము తరుగు!
నే తింటున్నా మిల్లెట్లు
దాని గుండెల్లో దించగ బుల్లెట్లు!
నే అలవరుచుకున్నా మంచి అలవాట్లు
దానికవి గ్రహపాట్లు!
నే చేసే నిత్య ధ్యానం నాలో పెంచే హుషార్
ఇక నన్ను అది భరించలేక తిరిగి చూడక పరార్!
మరి లేకపోతే
దానికెంత పొగరు
నా ఒంట్లోకి వచ్చింది ఆ షుగరు
తెలియజెప్పా దానికి నా పవరు!!



**-భాగ్యలక్ష్మి అప్పికొండ**
**9441571733**


## హడలిపోయేలా చేద్దాం!

ఈ మధ్యే ఆత్రుతగా పలకరించిందో తీయనినేస్తం.
తను రావడానికి ఇంకా కానే కాలేదు సమయం.
అయిన నా ఆరోగ్యం సమస్తం తన హస్తగతం.
పేరుకు మాత్రమే తీయ తీయని మధుమేహం.
శరీరంలోని అవయవాలన్నీ అవుతాయి దాసోహం.
ఇష్టంగా తినే ఆహారం పారిపోతుంది బహుదూరం.
తీపి లేని ఆహారం తినలేక అవుతున్నా సతమతం.
ఒంట్లోని ఓపికంత ఏమవుతుందో, క్షణక్షణం నీరసం.
ప్రతిరోజూ కచ్చితంగా చేయాల్సిందే వ్యాయామం.
నడక, యోగ, ధ్యానం, మరింకేదైనా మీ ఇష్టం
తగిన జాగ్రత్తలతో మీ ఇంట ఉంటుంది సంతోషం.
చక్కెర వ్యాధి పట్ల వదిలేద్దాం అయోమయం.
దినచర్య సక్రమంగా ఉండేలా చూసుకుందాం.
తరచుగా వైద్యుడ్ని సంప్రదిస్తూ భయం వదిలేద్దాం.
మనం తినలేని మధురాన్ని నలుగురికి పంచేద్దాం.
ఎదుటివారి సంతోషంలో ఆనందం వెతుక్కుందాం.
మనల్నిచూసి మధుమేహమే హడలిపోయేలా చేద్దాం.


**-శ్రీదేవి విన్నకోట, రాజమహేంద్రవరం**
**8519989793.**




# ఇంకొన్ని గొప్ప కవితలు... కార్టూన్లు

## పెళ్ళాం గిల్లింది !!


ల్యాప్టాప్ ముందు కూర్చుంటే నేను–
అస్సల్లేవనంటే లేవను !!
భోజనాన్కి ప్లేట్లు ముందు కూర్చుంటే నేను –
అట్లు, స్వీట్లు, బొబ్బట్లు, ఏవైనా వదలను!!
ఎండ తగలనివ్వను, వగలు, దిగులు వీడను !!
పక్కింటికీక్కూడా నడవనే నడవను!!
అయ్యయ్యో! యోగాకా !! పోనంటే పోనుగా !!
నా పెళ్ళాం ఒకరోజున,
హత్తుకొంది, మొత్తుకొంది,
గిల్లి గిచ్చి ఏడ్చింది !!
ఇకనైనా మారండని చెవిలో హోరెత్తించింది!!
పరగడుపున టెస్టులకెళ్ళి – గ్రౌండులోన పరుగెట్టా...
ఏం లాభం? అప్పటికే షుగరు వచ్చి చచ్చింది!
తీరు మార్చి నేటికి, సరిగ్గా మూడు నెలలు!
ఆనందం– ఆశ్చర్యం!!
రిపోర్టన్నీ కంట్రోల్లో!
మెచ్చుకోలు మెరుపులండి
నా పెళ్ళాం కనుసన్నల్లో!!


**–బి.వి.ఎస్ ప్రసాద్, నెల్లూరు,9949944006**


## చేదు నిజం!

జగాన చక్కర వ్యాధి జనులధికులన్నది చేదు నిజము
నిత్య నడక వారికి నిత్య యవ్వనమిచ్చు
వైద్యుల పర్యవేక్షణ వారికి ఆయువు పెంచు
ఊబకాయము తగ్గిన ఆరోగ్యం పెరుగు
మధుమేహానికి మెంతులు మేలు చేయు
వ్యాయామము వ్యాపకమైన అతిమూత్రవ్యాధినరికట్టు
వయసుతో కొందరికి వ్యాధి వచ్చు
ఒత్తిడి మధుమేహాన్ని పెంచి పోషించు
రక్తపోటు అధికమైన రోగము పెరుగు
స్థూలకాయం మధుమేహ వ్యాధిని పెంచు
మంచి నిద్ర మధుమేహాన్ని స్థిరంగా ఉంచు
ఆరోగ్యమైన ఆహారం ఆయువును పెంచు
పచ్చటి కూరలు ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచు
తృణధాన్యాలు ఆయువు తరగకుండా చూడు
తాగునీటిని పెంచిన రోగము తగ్గుముఖం పట్టు
తియ్యటి పదార్థాలకు దూరమున్న, వ్యాధి దూరమగు
మందులు మధుమేహాన్ని అదుపులోనుంచు
ప్రతిదినం యోగ మధుమేహాన్ని మట్టుపెట్టు!!

**–నామని సుజనాదేవి, కాజీపేట**



# బాపు-రమణ పురస్కార మహోత్సవం 2021

దీ.15.12.2021న హైదరాబాద్, తెలుగు యూనివర్సిటిలో బాపు-రమణ అకాడమీ (ఆత్రేయపురం-హైదరాబాద్) ఆధ్వర్యవంలో బాపు జయంతి ఉత్సవం జరిగింది.

ఈ సందర్భంగా ప్రముఖ కార్టూనిస్టు **శ్రీశంకుగారికి 'బాపు' పురస్కారంతో,** ప్రముఖ హాస్య రచయిత **శ్రీ శంకరమంచి పార్థసారథిగారికి 'రమణ' పురస్కారంతో** ఘనంగా సత్కరించారు.

అవార్డుల ప్రదానం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా॥కె.వి.రమణాచారి, ప్రముఖ సినీనటులు శ్రీతనికెళ్ళభరణి, శ్రీసాయికుమార్, నటి శ్రీమతిహేమ, రచయిత్రి డా॥సిహెచ్ సుశీల, శ్రీ వింజమూరి వెంకట అప్పారావు తదితరులు హాజరయ్యారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా॥కె.వి.రమణగారు మాట్లాడుతూ-' 'బాపురమణలు నిత్య ప్రాతఃస్మరణీయులు, తెలుగు జాతి ఉన్నంతకాలం వారి హృదయాల్లో సజీవంగా నిలిచే ఉంటారు!"అన్నారు. బాపురమణ అకాడమీ ఉన్నతాదర్శాన్ని గొప్పగా శ్లాఘించారాయన.

ప్రముఖ సినీ నటులు, రచయిత తనికెళ్ళ భరణి- బాపురమణ గార్లతో తమ అనుబంధాన్ని పంచుకున్నారు.

ఈ సభలో శ్రీ తనికెళ్ల భరణిగారు రచించిన **'నాలో శివుడు గలడు'** పాటల పుస్తకం, డా॥ సుశీలగారు రచించిన **'ముళ్లపూడి వెంకటరమణగారి సాహిత్య విశ్లేషణ'** పుస్తకాల్ని ఆవిష్కరించారు.

బాపురమణీయ లోగిలివారు ఈ యేడాది **'బాపురమణల మధుర స్నేహ పురస్కారం'-** ములుకుట్ల వెంకటనారాయణ, డాక్టర్ పోడూరి శ్రీనివాసరావు గార్లకు అందజేసారు.

బాపురమణ అకాడమీ, ఆత్రేయపురం పూతరేకులను సభకు విచ్చేసిన వారందరికీ అందజేసారు.

ప్రముఖ చిత్రకారులు, కార్టూనిస్టులు, రచయితలు హాజరయిన ఈ కార్యక్రమం ఆద్యాంతం ఆహ్లాదంగా సాగింది.



శ్రీశంకుగారికి 'బాపు' పురస్కారం



శ్రీశంకరమంచిపార్థసారథిగారికి 'రమణ' పురస్కారం



బాపురమణల మధుర స్నేహ పురస్కారం



'నాలో శివుడు గలడు' పాటల పుస్తకావిష్కరణ



'ముళ్లపూడి వెంకటరమణగారి సాహిత్య విశ్లేషణ' పుస్తకావిష్కరణ




# మాటల్లేవ్! నవ్వులే!!


మన కార్టూనిస్టులు క్యాప్షన్‌లెస్ కార్టూన్లలో కూడా సిద్ధహస్తులు కావాలనే ఉద్దేశంతో ప్రతినెలా 6 క్యాప్షన్‌లెస్ కార్టూన్లకు 200 రూపాయలు చొప్పున బహుమతులు! ఇది పోటీ కాదు! ప్రోత్సాహకం మాత్రమే!!





శ్రీ తోట జగన్నాథరావు, సరోజినీ స్మారకంగా, కార్టూనిస్టు శ్రీ టి.ఆర్.బాబు 3 కార్టూన్లకు & శ్రీ నాగిశెట్టి 3 కార్టూన్లకు ఈ బహుమతులు ఇస్తున్నారు.


## బహుమతి పొందిన కార్టూన్‌లు














బహుమతి పొందిన కార్టూన్















**గమనిక: కార్టూన్లు 10x7 సె.మీ సైజులో మాత్రమే పంపవలెను!**

మీ కార్టూన్లు ఈ మెయిల్‌కి ప్రతినెలా 15వ తేదీలోగా పంపండి quitefun.hasyanandam@gmail.com

# లక్ష లైకుల నోము

శ్రీష్టి శేషగిరి,
9290652632

**ఆదివారం కదా అని ప్రశాంతంగా కాఫీ తాగుతూ పేపరు తిరగేస్తున్నాడు లక్ష్మీపతి.**


**"ఏవండీ మిమ్మల్నే ఇది విన్నారా?" అంటూ పరుగున వచ్చింది లక్ష్మీపతి శ్రీమతి పంకజం.**

**ఏ వినాల్సి వస్తుందో అని లోన భయంభయంగానే ...**

**"ఏంటదీ?" అన్నాడు విసుగ్గా పేపర్‌లోనుండి తల బయట పెడుతూ.**

"అదేనండీ. మన ఎదురింట్లో కొత్తగా వచ్చిందే ఆ కామాక్షి.." అంటూ తెగ ఆయాసపడింది.

"ఆ...ఏమైంది ఆమెకు ఏమన్నా సుస్తీ చేసిందా? లేక ఏదన్నా కొత్త రకం పిండివంట చేసి గిన్నీస్‌రికార్డు కెక్కిందా? అంతలా ఆయాసపడ్తున్నావు." అన్నాడు తాపీగా లక్ష్మీపతి.




"అబ్బా! అవన్నీ కాదండి... ఆవిడ ఏదో నోము మొదలెట్టిందట కొత్తగా.." అంది ఆశ్చర్యానందంగా నోరంతా తెరుచుకుని పంకజం.

"దానికి ఎందుకంత ఆశ్చర్యం? నువ్వు పోయి వాయనం తీసుకుని వాళ్లిచ్చే శనగలో, గుగ్గిళ్ళో నా మొహాన కొట్టు!" అన్నాడు తాపీగా లక్ష్మీపతి.

"అయ్యో అది కాదండీ...నేను చెప్పేది పూర్తిగా వినరా?" అంది ఆవేశంగా పంకజం.

'విన్నాను కనుక నీ చెప్పుచేతల్లో వున్నానని... లోకమంతా కోడై కూస్తుంది.' అని అనబోయి నస ఆపి త్వరగా చెప్తే కదా వినేది ఈ మధ్య తెగ తెలుగు సీరియల్స్ చూస్తున్నారు. ఈ ఆడ లేడీసు ఏదీ ఒక పట్టాన చెప్పరు. ప్రతీదానికి భారీ డైలాగులు, లాంగ్ గ్యాపులు అనుకున్నాడు లోలోన.

"ఆ కామాక్షి ఏం నోము నోచుకుంటుందో తెలుసా?" అంటూ భర్త వైపుకి తిరిగి ఉత్సాహంగా పంకజం.

"ఓసినీ ఉత్సాహం సంతకెళ్ళా! సగం సగం చెప్పకు. మిగతాది బ్రేక్ తరువాత చెప్పడం చెప్పిందే చెప్పడం ఇవన్నీ నేటి దిక్కుమాలిన సీరియల్స్ లక్షణాలే. అవన్నీ నీకు అఘోరించి నా ప్రాణం మీద కొచ్చాయి." అంటూ వాపోయాడు లక్ష్మీపతి.

"ఏంలేదండీ. ఆ కామాక్షి ఏదో కొత్త నోము మొదలెడుతుందట. దాన్ని లైకుల నోమంటోంది." అంది పంకజం పరమానందంగా.

"ఏంటీ?!! లైకులనోమా? పసుపు, కుంకుమ నోము, పండ్ల నోములు, కాయల నోములు, చీరల నోములు, సారెల నోములు, గారెల నోములు ఆఖరుకి చాటలనోములు కూడా విన్నాను కానీ ఈ లైకుల నోములేంటే? కలికాలంలో కొత్తకొత్త నోములన్నీ స్వాము లనీ జనంలో భక్తితో తెగ ఆడేసుకుంటున్నారు." అన్నాడు లక్ష్మీపతి.

"అవునండీ! మొన్నటికి మొన్న సెల్‌ఫోన్ల నోము అని కొత్తగా వచ్చింది. వంద ఫోన్లు పంచి వాయనంగా ఇస్తే వచ్చే జన్మలో మంచి మొగుడు వస్తాడని ఏదో టీవీలో చెప్పారట. అది విన్న మన వీధి ఆడవాళ్ళంతా వెంటనే వంద సెల్‌ఫోన్లు కొని విస్తృతంగా పంచి నోము పూర్తి చేసు కున్నారు." అంది ఆనందపడిపోతూ పంకజం.

"తమరూ చేసి ఏడ్చారుగా ఆ వందఫోన్ల వాయనం. నా బ్యాంకు బేలన్స్ దెబ్బకు ఖాళీ చేసావు కదే!" అని ఆనాటి దుర్ఘటనని గుర్తు చేసుకున్నాడు విషాదంగా లక్ష్మీపతి.

"అబ్బా! ఎందుకండి అలా విచారిస్తారు. నేనే మన్నా ఆ నోము నాకోసం చేసానా?... వచ్చే జన్మలో కూడా మంచి మొగుడు వస్తాడంటే చేసాను కదా!" అంది చిన్నగా నవ్వుతూ.

ఆమె తిట్టిందో, పొగిడిందో అర్థంకాక వెర్రి నవ్వు నవ్వాడు లక్ష్మీపతి.

నాడు... అనగా సెల్‌ఫోన్ రాక పూర్వం


ఎంచక్కా పసుపుకుంకుమ నోము, పండ్లనోములు, కాయల నోములు, పూలనోములు ఆకులనోములుండేవి. నేడు ఈ సెల్‌ఫోన్ పుణ్యమో లేక పాపమో పిచ్చిపిచ్చి నోములొచ్చి పడ్తున్నాయి. అలా సెల్‌లో చూడడం, ఇలా ఫార్వార్డ్ చేయడం. దాన్ని ముందూ వెనకా చూడకుండా ఆచరించెయ్యడం. దానికితోడు టీవీలు, సోషల్‌మీడియాలలో రకరకాల స్వాములొచ్చి రకరకాల నోములు వ్రతాలు అంటున్నారు.

అది విన్న మహిళామణులు ఊరికే వుంటారా?... వుండరు! వెంటనే నలుగురు అమ్మలక్కలని వెంటేసుకుని ఇంటింటికి తిరిగి వాటిని ఎంచక్కా ఆచరిస్తారు... ఆ నోముల పేరుతో వ్రతాల పేరుతో భర్తల కడుపులు, జేబులు ఖాళీ చేస్తారు. అదేమన్నా అంటే మాకోసమా? అన్నీ మీకోసమే అంటూ ఒక మెసేజ్ ఇస్తారు. ఏం చేస్తాం అంతా కలిమహిమ! కాదు... కాదు!! కంప్యూటర్ మహిమ అనుకుని సంతృప్తి పడ్డాడు.

"ఇంతకూ ఆ నోము ఎలా చేస్తారో మీకు చెప్తే ఆశ్చర్య పోతారండీ!" అంది సంబరంగా పంకజం.

"ఎలా చేస్తారే తల్లీ! కొంపదీసి ఏ వంద కంప్యూటర్లో లేదా ల్యాప్‌టాప్‌లో వాయనం ఇవ్వమంటావా ఏంటి?" అని అడిగాడు అనుమానంగా లక్ష్మీపతి. మళ్లీ తన జేబుకు చిల్లు పడే సమయం దగ్గర్లో వుందనే అనుమానంతో.

"అబ్బే! అదేంలేదండీ. ఇది చాలా ఈజీ నోము. జస్ట్ ఇంట్లో కూర్చుని పైసా ఖర్చు లేకుండా ఎవరైనా ఎక్కడనుండైనా ఈజీగా చేసుకునే నోము." అంది వయ్యారంగా పంకజం.



అది విన్న లక్ష్మీపతి–

"అమ్మయ్య బతికించావే. మళ్ళీ లక్షకో, రెండు లక్షలకో... టెండరు పెడతావని తెగ భయపడిచచ్చాను." అని మనసారా నవ్వుకున్నాడు.

"ఆగండాగండి! అలాగని ఇది అంత తేలికైన నోము కాదండి. అలా తీసి పారేయటానికి!" అంది పంకజం పళ్ళికిలిస్తూ.


"మళ్ళీ పెట్టావా ట్విస్టూ? ఏదో లొసుగు లేకుండా విషయాన్ని సూటిగా చెప్పరు కదా మీ ఆడాళ్ళు. అదేంటో చెప్పి తగలడు!" అన్నాడు భయంభయంగా లక్ష్మీపతి.

"ఇది పూర్తిగా ఇంట్లోనే కూర్చుని ఎవరికి వారే కేవలం సెల్‌ఫోన్‌తో చేసే నోమండీ." అంది పంకజం.

"ఇంట్లో కూర్చుని... చేసే వ్యాపారాలు చూసాను... ఇంట్లో చేసే ఉద్యోగాలు చూసాను. సెల్‌లో చూసి ఇవన్నీ చేయగలం అని తెలుసు కానీ ఈ సెల్‌లో చూస్తూ చేయాల్సిన నోము గురించి ఇదే వినడం. ఆనాడు లేవు ఇవన్నీ. పాతొక రోత కొత్తక వింత అని అందుకే అన్నారు కాబోలు అనుకున్నాడు లక్ష్మీపతి.

"దానికి తమరేం చెయ్యాలట?... సెల్ ఫోన్‌లో బ్యాంకు అకౌంటు నుండి వంద మందికి వెయ్యి లెక్కన పంపాలా? లేక మన క్రెడిట్‌కార్డు పిన్‌నెంబరు వందమందికి పంపాలా?" అన్నాడు వెటకారంగా లక్ష్మీపతి.





"అదిగో ఆ వెటకారం తగ్గించండి. చెప్పేది పూర్తిగా వినండి." అంది విసవిసలాడుతూ పంకజం.

'ఆ చెప్పు!... వినక చస్తానా... వినకపోతే చస్తాను కానీ...' అనుకున్నాడు లోలోన లక్ష్మీపతి.

"ముందుగా సెల్‌ఫోన్ తీసుకోవలెను." అంటూ మొదలుపెట్టింది పంకజం.

"అది ఏ కంపెనీది అయి వుండవలెను?" అన్నాడు మధ్యలో లక్ష్మీపతి.

"అబ్బా! మీరూ, మీ వెధవ సందేహాలు. ఏదో గొట్టం కంపెనీ సెల్‌ఫోనండీ." అంది విసుగ్గా.




"ఆ కంపెనీ పేరెప్పుడూ వినలేదే? కొత్తగా వచ్చిందా మార్కెట్‌లోకి?... దాంట్లో ఫీచర్స్ ఏంటో?" అని ఎదురు ప్రశ్నలతో ముంచేసాడు లక్ష్మీపతి.

"అబ్బబ్బా! ఆపుతారా మీ వెటకారం... వ్యంగ్యం! గొట్టం అంటే ఏదో కంపెనీ కాదు మహాశయా! ఏదో కంపెనీ అనబోయి అలా అన్నాను." అంటూ మళ్ళీ విషయంలోకి వెళ్ళింది.

"ఆ గొట్టం అనే కంపెనీ ఫోన్‌లో ఆండ్రాయిడ్ లేదా స్మార్ట్ ఫోన్ అయి వుండవలెను." మరింత వివరం ఇచ్చింది పంకజం.

"ఏం పాపం? మిగతావన్నీ ఏం తప్పు చేశాయంటా!" అన్నాడు లక్ష్మీపతి మధ్యలో కల్పించుకుని.

భార్య అప్పటికే గుడ్లు ఉరిమి చూడడంతో దెబ్బకు దడుచుకుని... "సారీ! సారీ... ప్లీజ్ కంటిన్యూ." అన్నాడు క్లాసులో విద్యార్థిలా రెండు చేతులూ కట్టుకుని.

"ఆఁ! ఏం చెప్పాను ఇందాక?! గొట్టం కంపెనీ ఫోనైనా అందులో ఆండ్రాయిడ్ లేదా స్మార్ట్‌ఫోన్ వుండాలి. దానిలో నెట్ అనేది కంపల్సరీగా వుండాలి." అంది పంకజం.

"అది వైఫై అయినా ఫర్వాలేదా? లేక ఫలానా కంపెనీ వాళ్ళు ఇచ్చిన నెటే అయి వుండాలా?" అంటూ తన సందేహాల్ని వ్యక్తం చేసాడు లక్ష్మీపతి భయం భయంగా.

"ఏదైనా ఫర్వాలేదు. ఏ రాయి అయితేనేం పళ్ళు ఊడగొట్టుకోడానికి?" అంది పంకజం కోపంగా భర్తను చూస్తూ.

"సరే... సరే. ఇక తదుపరి ఏం చేయవలెను?"

"ఆండ్రాయిడ్ లేదా స్మార్ట్‌ఫోన్‌లోని నెట్ ఆన్ చేయవలెను." అంది.

'చేసితిని ఫో!' అనుకున్నాడు లోలోన లక్ష్మీపతి.

"అలా చేసాక ఫేస్‌బుక్‌లోకి లాగాన్ అవవలెను." అంది.

"అనగా ముఖపుస్తకం... ఒకవేళ అందులో ఖాతా లేనిచో..." అన్నాడు లక్ష్మీపతి సంశయంగా.

"వెంటనే తెరుచుకోవలెను. తమరు కాస్త నోరు మూసుకోవలెను." అంది పంకజం ఆగ్రహంతో ఊగిపోతూ.

మూసితిమిపో... అనుకున్నాడు లక్ష్మీపతి. ఎక్కువ మాట్లాడితే ఇక డేంజరని గ్రహించి.

"ఫేస్‌బుక్‌లో మీరు ఇటీవల చేసిన ఒక గొప్ప పనిని గురించిన వివరాలు పొందుపర్చాలి. అది ఫోటో అయినా కావచ్చు. వీడియో అయినా కావచ్చు." అంది భర్తవైపు సూటిగా చూస్తూ.

'ఫేస్‌బుక్కులో నేడు పెట్టే పిక్చర్లు వీడియోలలో విశేషమేముంది నా బొంద?... పళ్ళు తోముతూ ఒకళ్ళు, ఇల్లు ఊడుస్తూ మరొకరు, తింటూ కొందరు, తాగుతూ ఇంకొందరు... ఇందులో ఏం గొప్పతనం వుందని వీళ్ళంతా వాటిని పదిమందికీ పంచుకుంటారో...' ఎంత ఆలోచించినా లక్ష్మీపతికి అర్థం కాలేదు.

"అది గొప్ప పనే అయి వుండాలా? లేక గొప్పలకు చేసిన పని అయినా సరి పోతుందా?" అని సూటిగా నిర్భయంగా అడిగాడు లక్ష్మీపతి తన సతిని.

"అది ఏదో ఒకటి. అది ఏమన్నది అనవసరం ఈ నోముకి." అంది శాంతంగా పంకజం.

"సరే అటులనే ముఖచిత్రంలో పెట్టినచో ఏం జరుగును?" అన్నాడు లక్ష్మీపతి.

"ఏం జరుగునా?....చాలా జరుగును. ఆ పెట్టిన దాన్ని చూసి చాలామంది మెచ్చును. ఆ మెచ్చినవారు లైకులు చేసెదరు!" అంది వెటకారంగా.

"ఓహో! అలాగా?! ఆ లైకులు ఎవరు చేసినా ఫర్వాలేదా అనగా... స్త్రీ పురుష బేధాలున్నాయా?"







"ఎవరైనా చేయవచ్చు లైకు. దానికి లింగ విభేదాలు లేవు. కులమతాలు లేవు. ప్రాంత భేదాలు లేవు. లక్షణంగా లైకు అనేది నొక్కితే చాలు. వారు నోములో భాగస్వాములు అవుతారు." అంది పంకజం.


"అలాగా? ఇదేదో వెరైటీ నోములాగే వుందే? నియమ నిష్టలున్నాయా? ఇట్టి నోముకు ఎవరు అర్హులు కారో తెలుపగలరు." అన్నాడు బుద్ధిగా లక్ష్మీపతి."

"ఈ నోముకి పెద్దగా నియమ నిష్టలు ఏమీ లేవు... కానీ సెల్‌ఫోన్ వున్నవారంతా దీనికి అర్హులే! " అంది.

"అఘోరించాములే కానీ ఈ నోములోని

## ఏడు వారాల నవ్వులు

Surgmama (ARUN)




తదుపరి ఘట్టం ఏంటో వివరింపు. విని తరిస్తా." అన్నాడు లక్ష్మీపతి దీనంగా.

"ఆ వస్తున్నానండీ...అక్కడికే వస్తున్నా.." అంటూ మొదలెట్టింది పంకజం.

"ఆ ఫేసుబుక్కులలో పెట్టే విషయాన్ని చూసి జాతి, కుల, మత, వర్గ ప్రాంత భేదాలు లేకుండా ఎవరైనా సరే ఎక్కడివారైనా సరే లైకుని నొక్కవలెను." అంటూ ఆగింది.

ఇది వింటున్న లక్ష్మీపతికి నిత్యం ఫేసు బుక్కులో కనిపించే పాచిపళ్ళు తోముతూ గేదెలని కడుగుతూ శవాల పక్కన నిల్చుంటూ తీసిన ఛాయాచిత్రాలు, వాటికి క్రింద వేలల్లో, లక్షల్లో కనిపించే లైకులు గుర్తొచ్చాయి.

"ఈ లైకులనే 'కీర్తి' లుగా భావిస్తున్నారు నెటిజన్లు. కడుపుకు తిండి లేకపోయినా ఫర్వా లేదు. ఉండగలరు కానీ పెట్టిన విషయానికి లైకులు రాకపోతే తెగ తల్లడిల్లిపోతారు."

"నాడూ ఉండేది కీర్తి, తపన. కానీ ఆనాడు ఆ కీర్తి కోసం ఎన్నో గొప్ప పనులు,త్యాగాలు, దానాలు చేసేవారు. కొందరు కీర్తి కోసం ఎన్నో దానధర్మాలు చేసి చివరికి సర్వస్వం పోగొట్టుకున్నారు. ఇంకొందరు కీర్తి కోసం కక్కుర్తి పడి అప్పులపాలైనారు. అదోరకం పిచ్చి' అనుకున్నాడు లక్ష్మీపతి.

"అలాగే... లైకులను నొక్కితిమిపో. తదుపరి ఏం చేయవలెను" అన్నాడు లక్ష్మీపతి వినయంగా.


"ఏం చేస్తాం! ఆ వచ్చిన లైకులని లెక్క పెట్టుకుని అడిగినవారికి అడగనివారికీ, తెలిసిన వాడికీ, తెలియనివాడికీ ఫోన్ చేసి మరీ గొప్పగా చెప్పుకుంటాం." అంది పంకజం.

అదేదో ఒలింపిక్స్‌లో బంగారుపతకం సాధించినంత గర్వంతో.

'ఏడ్చారుఫో...' అని మనసులో అనుకుని ఒకవేళ లక్ష లైకులు... అసలు లైకులు రానిచో?" అని భయం భయంగా అడిగాడు.

"లైకులు రాకుంటే ఆ నోము ఫలించ లేదని అర్థం. లక్ష లైకులొస్తే అది లక్ష లైకుల నోము. రెండు లక్షల లైకులొస్తే అది రెండు లక్షల లైకుల నోము. అయిదు లక్షలొస్తే అది ఐదు లక్షల లైకుల నోము. కోటి లైకులొస్తే అది కోటి లైకుల నోము." అంది మహదానందంగా. తనకప్పుడే లక్ష లైకుల నోము ఫలించిన ఉత్సాహంతో.


'ఇదేం నోములురా బాబు... దిక్కుమాలిన నోములు. ఏం చేస్తాం. అంతా కలికాలం... కాదు కాదు లైకుల కాలం.' అనుకున్నాడు లక్ష్మీపతి తనలో తనే నవ్వుకుంటూ.








# సెవెన్ స్మైల్స్


అంకుగారు.. తన ఎన్నికల వాగ్దానాలు, మేనిఫెస్టో కాపీలు జాగ్రత్త చేసి, వాటితోనే ప్రతి ఏడు భోగి మంటల్లో వేస్తూ... చలి కాచుకుంటుంటారు!
SARMA



ముగ్గులు తొక్కకుండా ఆవిడగారి ఏర్పాట్లు చూసావా దీనా....


"మీరు చనిపోయేటప్పుడు 5½ అడుగుల జాగా చాలు" అని నిన్న బోధించాను.. కానీ భక్తుల అభ్యర్థన వల్ల 5.8 అడుగులకు పెంచుతున్నాను..
ప్రవచనాలు
TV
FEET
6
5
4
3
2
1
FEET
1 2 3 4 5 6


కొత్తరకం ముగ్గు...ఎలా ఉందండీ?
G
f
M
పద్మ..


పెట్రోలు ధరలు తగ్గించండి..!!
టమాటా ధరలు తగ్గించండి..!!
అధిక ధరలు తగ్గించండి..!
వా..!!
అది వింటూ, ఇది మొత్తం తగ్గించేసారు..!!
సూపర్ సెలూన్
ప్రవీణ్


కొత్తరకం గొబ్బెమ్మలు ఎంతసేపు పిసికినా చేతికి అవ్వదు కోరిన పూలు పెట్టవచ్చు మేడమ్!
మొగిల్లి.


అప్పులు ఎగ్గొట్టి విదేశాలకు చెక్కేయడానికి లోన్స్ ఇవ్వబడును.
WAY TO PRIVATE BANK

# గొర్రెల లెక్క

సంగనభట్ల చిన్న రామ కిష్టయ్య
9908554535

**ఒక పండితుడు పొరుగు గ్రామానికి కాలినడకన వెళుతున్నాడు.**

**దారిలో ఆ పండితునికి ఒక గొర్రెల కాపరి కనిపించి "సామీ! ఎక్కడికి వెళ్తున్నారు?" అని ప్రశ్నించాడు.**

**అప్పుడు ఆ పండితుడు– "నేను పొరుగు గ్రామానికి వెళుతున్నాను. ఆయాసం వస్తున్నది... కాస్త గుబురుగా ఉండే చెట్లు ఏవైనా ఉంటే చెప్పు! అక్కడ కాస్త విశ్రాంతి తీసుకొని తిరిగి నడక సాగిస్తాను!" అని అన్నాడు.**

అది విన్న గొర్రెల కాపరి– "సామీ! అదిగో!... ఆ కనిపించే బాలుడే నా పిల్లవాడు. అక్కడ కనిపించేది నా గొర్రెలే. మీరు అక్కడ చెట్టు కింద విశ్రాంతి తీసుకోండి.... మీకు ఎండ తగలదు. ఆ చెట్టుకు కొన్ని పండ్లు ఉన్నాయి. అవి తిని అక్కడ ఉన్న నీటితో మీ దాహం తీర్చుకోండి... అలాగే మా వాడికి ఏదైనా చదువు చెప్పండి. అక్కడ గొర్రెలు కాస్తూ ఉన్నాడు. వాడు ఇప్పుడిప్పుడే బడికి వెళుతున్నాడు. వాడికి చదువు ఏమీ అంటడం లేదు. మీరు గొప్ప పండితులు గదా! మీరు వాడికి చదువు ఏమైనా నేర్పితే వస్తుందేమో! మీకు కూడా సమయం తొందరగా గడిచిపోతుంది... మా వాడికి కొంచెం చదువు వచ్చినట్లు ఉంటుంది...మీకు పుణ్యం ఉంటుంది బాబూ!"అని అన్నాడు.

"సరే!...అలాగేలే!" అని అన్నాడు ఆ పండితుడు.

ఆ గొర్రెల కాపరి అక్కడి నుండి దూరంగా ఉన్న తన ఇంటికి వెళ్ళి పోయాడు.

ఆ పండితుడు అక్కడకు వెళ్లి ఆ కాపలా పిల్లవాణ్ని దగ్గరికి పిలిచి– "అరేయ్ అబ్బీ!... ఇవి ఎన్ని గొర్రెలు ఉన్నాయి?" అని ప్రశ్నించాడు.


ఆ పిల్లవాడు– "యాభై!"అని జవాబు చెప్పాడు.

"ఓహో!... ఈ యాభై గొర్రెల నుండి ఒక గొర్రెను నేను తీసుకున్నానని అనుకో... అప్పుడు ఎన్ని గొర్రెలు ఉంటాయి" అని తిరిగి ప్రశ్నించాడు ఆ పండితుడు.

"ఆహా ! నేను మిమ్మల్ని గొర్రెను తీసుకోనిస్తానా! అలాంటి పప్పులేం నా దగ్గర ఉడకవు... నా కళ్ళు కప్పి గొర్రెను ఎలా తీసుకుంటారు?" అని అన్నాడు ఆ పిల్లవాడు.

"అరేయ్!... అది కాదురా! ఒక గొర్రెను నీవు నాకు దానంగా ఇచ్చావనుకో. అప్పుడు ఎన్ని గొర్రెలు ఉంటాయి?" అని తిరిగి ప్రశ్నించాడు ఆ పండితుడు.

"ఇదిగోనండి... ఆ దానం, గీనం నా దగ్గర నడవవు. కావాలంటే



మా అయ్యను అడగండి. ఆయన కూడా మీకు ఉచితంగా వాటిని ఇవ్వడు!" అని అన్నాడు ఆ పిల్లవాడు.

"ఒరేయ్! అది కాదురా! మీ ఒక్క గొర్రెను నేను దొంగతనం చేశానని అనుకో... అప్పుడు ఎన్ని గొర్రెలు ఉంటాయి?..." అని తిరిగి ప్రశ్నించాడు ఆ పండితుడు.

"ఏమండీ! మీరు చూస్తే పెద్ద మనిషి లాగా ఉన్నారు. మీరు దొంగతనం చేస్తారంటే నేను ఎలా నమ్మడం?... అయినా నేను ఉండగా మిమ్మల్ని దొంగతనం చేయనిస్తానా! గొర్రె పోతే మా అయ్య ఊరుకుంటాడా! నన్ను నాలుగు తంతాడు కదండీ!" అన్నాడు.

ఆ పండితుడు తల పట్టుకున్నాడు.

'తాను ఇంత పండితుడై ఉండి కూడా ఈ బాలునికి అర్థం చేయించలేక పోతున్నాడు. ఏదో విశ్రాంతికని ఆగి వీడి తండ్రి బ్రతిమి లాడాడు గదా అని లెక్కలు చెబుదామంటే వీడే నాకు లెక్కలు నేర్పేటట్టు ఉన్నాడే...' అని అనుకున్నాడు.

అయినా ప్రయత్నం చేద్దాం అని అనుకుని ఈసారి కాస్త గౌరవంగా–

"అది కాదు బాబూ!... నేను నిన్ను తమా షాకు అడుగుతున్నాను రా! నీ యాభై గొర్రె లలో మీ అయ్య ఒకటి తోలుకొని పోయి నాడు అనుకో!... ఇంకా ఎన్ని గొర్రెలుం టాయి? అని తిరిగి ప్రశ్నించాడు.

అప్పుడు ఆ కుర్రవాడు– "అలా చెప్పండి. మా నాన్న తోలుకొని వెళ్తానంటే నేను వద్దం టానా!... ఒక్కటి కాదు.... పది తీసుకొని వెళ్ళమని చెబుతాను!" అని అన్నాడు.

తిరిగి పండితుడు కల్పించుకుంటూ–

"ఇంతకు నాకు నీవు సమాధానం చెప్పనే లేదు. మీ నాన్న నీ గొర్రెల నుంచి ఒక్కటి తోలుకొని పోతే... ఇంకా ఎన్ని గొర్రెలు ఉంటాయి?" అని తిరిగి ప్రశ్నించాడు ఆ పండితుడు.

'నలుబది తొమ్మిది' అని ఆ కుర్రాడు చెబు తాడని అనుకున్నాడు. అదే తాను ఆ కుర్రాడి నుండి ఆశించిన సమాధానం.

కానీ ఆ కుర్రాడు– "ఇది కూడా మీకు తెలియదా?!... మీరేం పెద్ద మనుషులు?... ఒకటి తక్కువ యాభై!" అని అన్నాడు.

"పోనీ! రెండు తోలుకొని వెళ్తే..." అని తిరిగి ప్రశ్నించాడు ఆ పండితుడు.


"రెండు తక్కువ యాభై!" అని అన్నాడు ఆ కుర్రవాడు.

"మరి మూడు తోలుకొని వెళ్ళితే..." అని తిరిగి తను ఆశించిన సమాధానం వస్తుందేమోనని ప్రశ్నించాడు ఆ పండితుడు.

"ఏముందండీ! మూడు తక్కువ యాభై" అని జవాబు చెప్పాడు ఆ కుర్రవాడు.

అప్పుడు ఆశ్చర్యపోవడం ఆ పండితుడి వంతు అయింది.

"ఓహో! ఈ లెక్కలకు అందుకే అనేక పద్ధతుల్లో జవాబులు ఉంటాయి కావచ్చు. నేనే వీడి దగ్గర్నుంచి లెక్కలు నేర్చుకున్నాను." అని అనుకుంటూ తిరిగి కాలిబాట పట్టాడు ఆ పండితుడు.












**గతంలో...** అమెరికాలో స్థిరపడ్డా బ్రహ్మచారి చందు. అందరికీలానే చందు పెళ్ళికోసం తండ్రి తన మరదలు సుబ్బలక్ష్మిని పెళ్ళి చేసుకోమని నెత్తినోరు కొట్టుకుని మొత్తుకుంటుంటాడు. తనకి మరదలు మీద ఏ ఫీలింగ్ లేదని చందు తెగించి చెప్పేస్తాడు. మూడు నెలల్లో యోగ్యురాలైన అమ్మాయిని తెచ్చి మా ముందు పెట్టు... లేదంటే చచ్చిపోతానని బెదిరిస్తూ తండ్రి ఈమెయిల్ పంపిస్తాడు. అమ్మాయిని వెతికే పనిలో ఉంటాడు చందు. మెక్సికన్ కిడ్నాపర్ ఓలేకి, సుబ్బు ఒక ఫోటో ఇచ్చి, ఆ అమ్మాయిని కిడ్నాప్ చేయమని చెప్తాడు. ఆ అమ్మాయి తెలంగాణ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో 6వ అయిటమ్ చేసే అమ్మాయని చెప్తాడు. ఆ కార్యక్రమం అయిపోయాక సౌమ్యను కిడ్నాప్ చేసి, ఒక గదిలో బంధిస్తాడు ఓలే!.... సౌమ్య ఓలేని నానా విధాలుగా ఇబ్బంది పెడుతుంటుంది. ఆమె పెట్టే ఇబ్బందులు భరించలేక ఆమెని విడుదల చేస్తాడు ఓలె.

**ప్రస్తుతం...**

**రచన-రామం, చందు ఆనందంగా ఉండటం చూసి- "ఆఁ! నీ భార్య వెనక్కి వచ్చింది కద! మరి మీడియాను పిలుద్దామా?" అడిగాడు రాఘవరావు, రామాన్ని.**

**చందు,రామం మొహామొహాలు చూసుకున్నారు.**

**'ఓరి నీ పిచ్చి తగలెయ్య.' అని ఆ చూపుకు అర్థం.**

**అప్పటికే రాఘవరావుకు మీడియాలో కనిపించాలనే పిచ్చి ఉందనే విషయం రామానికి,చందుకు తెలుసు.**

**"వద్దే వద్దు! ఇక మా ఇంటికి వెళతాం!" అన్నాడు రామం.**

**"మీడియా ఇంటర్వ్యూ అవగానే పోదురు గానీ.." అన్నాడు రాఘవరావు.**

**"వద్దు! ఇప్పుడే కిడ్నాప్ నుండి వెనక్కి వచ్చింది. అనవసరంగా ఈ తతంగం ఎందుకు?" అన్నాడు రామం.**

**రాఘవరావు ఇంకేదో అనబోతుంటే... రాఘవరావు భార్య ఆయన కాలు గట్టిగా తొక్కింది.**

రాఘవరావు కెవ్వుమని కుర్చీలో నుండి ఎగిరి పడ్డాడు.

"ఏమయ్యింది?" అడిగాడు చందు.

రాఘవరావు సమాధానం ఇచ్చేలోపే, రచన అంది-"ఏం లేదే!... అత్తమ్మ మామ కాలు తొక్కి నట్లుంది."

అందరు పగలబడి నవ్వారు.

ఐతే చందు, పదేపదే ఇందు వైపు చూడడం రచన గమనించి... 'నా కిడ్నాపేందో గానీ... చందు లవ్వులో పడినట్లున్నడు.' అని మనసులో అనుకుంది.

రాఘవరావు ఇంటి నుండి సెలవు తీసుకొని, రామం,రచన, చందు బయటకు వచ్చి రామం కారు ఎక్కారు.

కారు వెళ్తుంటే రచన కిడ్నాపర్ గురించి భర్తకు వివరిస్తోంది.

రామం ఆసక్తిగా వింటున్నాడు గానీ... చందు మాత్రం ఏదో పోగొట్టున్నవాడిలా ఉన్నాడు.

రచన చెప్పడం ఆపేసి– "చందు! ఏం సంగతి? ఆ ఇంట్ల సెల్‌ఫోన్ గిట్ల ఏమైనా యాది మర్చినవా?" అంది.

"లేదు!"అన్నాడు.

"మరి?..."

"ఏం లేదు!"అన్నాడు.

"ఏ... నాకు సమజైందిలే, రాఘవరావు సార్ బిడ్డ ఇందుతో, లవ్‌ల పడినవ్ కదా?" అంది.

చందు కంగారుగా–"అబ్బే! ఏం లేదు!!" అన్నాడు.

"ఏరా... నిజమా?" అన్నాడు రామం.

"ఏం లేదురా!" అన్నాడు చందు.

"చందు, నువ్వు ఆ పోరిని మధ్యలో చూపు తిప్పుకోకుండా చూసుడు, అటు ఇటు చూస్తున్నట్లు చూసుడు నాకు తెలుసులే... నా దగ్గరనా నీ కథలు?" అంది రచన.

"......"

"ఆ పోరిని నువ్వు లవ్ చేస్తున్నవ్. అది పక్కా!" అంది రచన.

"ఔను...కానీ..." అన్నాడు చందు.

"కానీ ఏంట్రా?" అన్నాడు రామం.

"..........."

"అరేయ్! ఆ అమ్మాయి తెలంగాణ... నీది ఆంధ్ర. మీ నాన్న ఆంధ్ర అమ్మాయినే చేసుకోమని కదా నీకు రూల్ పెట్టాడు..." అని గుర్తు చేసాడు రామం.

"అదేరా... అదే ఆలోచిస్తున్నాను!" అన్నాడు చందు.

"ఇందులో ఆలోచించుడు ఏంది? ఆంధ్ర ఐతే ఏంది, తెలంగాణ ఐతే ఏంది...మన తెలుగోళ్ళే కదా?" అంది రచన.

"అబ్బా! మా నాన్న సంగతి నీకు తెలీదు." అన్నాడు చందు.

"ఏంటి...ఎప్పుడు నాన్న, నాన్న అని నీ లొల్లి. ఇందు మంచి పోరి. ఆమెను ప్రేమించిన అని మీ నాన్నకు చెప్పి ఒప్పించు." అంది రచన.

"కష్టం...." అన్నాడు చందు.

"ఏం?...తెలంగాణ అమ్మాయిలు, అమ్మాయిలు కాదా? ఎందుకు వద్దు?"

"మా ఇంట్లో ఒప్పుకోరు."

"ఎందుకు?"

"తెలంగాణ అమ్మాయిలు హార్ష్‌గా ఉంటారని మా వాళ్ళు ఒప్పుకోరు."

"ఏడ్చినట్లే ఉంది... మనసుల ఉన్నది డైరెక్ట్‌గా బయటికి మాట్లాడితే హార్ష్‌గా ఉన్నట్లా?" అంది.

"అమ్మా! తల్లీ!! నీతో వాదించే ఓపిక నాకు లేదు. నన్నొదిలెయ్!"

"సరిగ్గా ఇదే వాదన మీ ఇద్దరికీ మధ్య కొన్ని రోజుల క్రితం జరిగింది. మళ్ళీ అదే వాదన ఐతే కారులో నుండి మీ ఇద్దరిని దింపేస్తా... వాదించుకున్నాక ఫోన్ చేయండి. చందును వాడి ఇంట్లో దింపి, నిన్ను తీసుకు వెళతా..." అన్నాడు రామం చిరాగ్గా.


ఇద్దరు కాస్త మౌనంగా ఉన్నారు.

"అసలు ఏంట్రా మీ నాన్నగారి సమస్య?" అన్నాడు రామం.

"మా ఇంట్లో ఒప్పుకోరు! కష్టం!!" అన్నాడు చందు.






"అరే!... కష్టం ఏంది కష్టం. ఈ ఆంధ్ర... తెలంగాణ లొల్లి ఎప్పుడో పోయింది. ఎవరి బతుకు వాళ్ల బతుకుతున్నారు. మీ నాన్న ఇంకా మారలేదా?" అంది రచన.

"సమస్య ఆంధ్ర–తెలంగాణ... రాజకీయ సమస్యలు, ప్రాంతాల సమస్యలు కాదు తల్లి... మా నాన్న సమస్య వేరు."

"ఏందది?"

"అది చెప్పాలంటే 100 ఏళ్ళు వెనక్కి వెళ్ళాలి..." అన్నాడు చందు.

"అంత కథ ఉందా?"

"అవును!"

"చెప్పు!" అంది రచన.

" అనుకుంటూనే ఉన్నాను. మీ నాన్నగారి మొండిపట్టుదలకు వేరే ఏదో కారణముం టుందని నాకు ముందు నుంచే అనుమానం, సరే సంగతేంటో చెప్పు." అన్నాడు రామం.

✦ ✦ ✦

సుబ్బు, పార్కులో అటు ఇటు ఓడిపోయిన ఎమ్మెల్యేలా తిరుగుతున్నాడు.

తెల్లరంగు హోండా సివిక్ వచ్చి ఆగింది.

కారులో నుండి బక్క పల్చగా, బట్టతలతో ఉండే మీసాల వీసాచారి దిగాడు.

ఇంటి పేరులో మీసాలున్నయె కానీ, ఆయనకు మీసాలు ఉండవు.

ఆయనను చురచురా చూసాడు సుబ్బు.

"బాగున్నారా సుబ్బు గారు?" అన్నాడు వీసాచారి.


"ఇంతకు ముందే కదా ఫోన్‌లో మాట్లాడి చచ్చాను..అప్పుడే ఏం అవుతుంది?" అన్నాడు సుబ్బు.

"ఇద్దరు తెలుగు వాళ్లు కలిస్తే... బాగు న్నారా అని పలకరించుకోవడం సాంప్ర దాయం సుబ్బు గారు!" అన్నాడు వీసాచారి.

"సాంప్రదాయాలు బానే పాటిస్తారు మీరు. కానీ, నాకు మాత్రం సరైన సలహా ఇవ్వలేదు. ఆ ఓసే గాడిని నాకు పరిచయం చేసారు కదా. వాడు, కిడ్నాప్ చేయాల్సిన అమ్మాయిని కాకుండా ఇంకెవర్నో కిడ్నాప్ చేసాడు. రెండో సారి కూడా ఇంకెవరినో కిడ్నాప్ చేసాడు... పైగా డబ్బు కక్కమని బెదిరిస్తున్నాడు... ఇదే మైనా న్యాయంగుందా?" అరిచాడు సుబ్బు.

"అబ్బా! ఆగండి సుబ్బు గారు!! అల్రెడీ ఫోన్‌లో చెప్పారు కదా! విషయం కనుక్కునే వస్తున్నాను... అమ్మాయి ఫోటో మిస్ అయ్యింది. ఆ తెలంగాణా ప్రోగ్రాం ఇన్విటే షన్‌ను ఫాలో అయ్యాడు. నిర్వాహకులు, అందులో ప్రోగ్రాం జాబితాను మార్చారు. అందుకే సమస్య వచ్చింది."

"ఐతే... నేను ఓసే గాడికి డబ్బు..."



"అక్కర్లేదు. ఇవ్వక్కర్లేదు... నేను వాడికి నచ్చజెప్పాను. వాడు మీ జోలికి రాడు!"

"సంతోషం! మరి నా పని?"

"ఏమిటి మళ్ళీ కిడ్నాపా?..." అన్నాడు వీసా చారి.

"ఇక్కడ మళ్ళీ ఎక్కడ ఏడ్చిందండీ... అసలు కిడ్నాప్ చేయాల్సిన అమ్మాయిని కిడ్నాప్ చేయించాలి కదా?"

"ఇంతకూ ఆ అమ్మాయిని... అదే ఇందును ఎందుకు కిడ్నాప్ చేయించాలని అనుకుంటున్నారో చెప్తారా?"

సుబ్బు ఒక క్షణం ఆగి..."ఎందుకు?" అన్నాడు.

"ఆహా! కారణం తెలిస్తే, ఇంకేదైనా సహాయం చేయొచ్చు కదా అని అడిగాను. అంతే! ఇష్టం లేకపోతే చెప్పొద్దు!" అన్నాడు వీసా చారి.

సుబ్బు మరో క్షణం మౌనంగా ఉండి–

"అది చెప్పాలంటే వంద ఏళ్ళు వెనక్కి వెళ్ళాలి!" అన్నాడు.

"అంత..... కథ ఉందేంటి!"

"ఔను!"


"ఫరవాలేదు చెప్పండి." అన్నాడు వీసా చారి, ఓ సిమెంట్ బెంచ్ మీద కూర్చుంటూ.

✦ ✦ ✦

రాఘవరావు ఇల్లు!

ఇందు తల్లి సంజీవని, ఇందు గది తలుపు తట్టి, లోపలికి వచ్చింది.




ఇందు, బెడ్ మీద పడుకుని సెల్‌ఫోన్‌లో ఏదో చూస్తోంది.... తల్లిని చూడగానే లేచి కూర్చుంది.

"ఆ అబ్బాయి ఎట్ల ఉన్నాడే?" అంది.

"అబ్బా! అమ్మా... మొదలుపెట్టినవా... పెళ్ళిలొల్లి..." అంది.

"చెప్పు!" అంది.

"ఏ అబ్బాయి?" అంది విసుగ్గా.

"అదే, నిన్న రాత్రి నుండి ఈరోజు రచన వచ్చేంత వరకు... రచన భర్తకు తోడుగా ఉన్నాడే... ఆ అబ్బాయి... చందు... ఎలా ఉన్నాడే?" అంది.

''బాగున్నాడు!'' అంది ఇందు చిరునవ్వుతో.

"ఆ అబ్బాయికి నువ్వు బాగా నచ్చినట్లున్నావ్, నేను గమనిస్తూనే ఉన్నాను. మేము ఉన్నాం అని కూడా చూసుకోకుండా నీకు సైట్ కొట్టాడు." అంది తల్లి.

"సైట్?..."

"అదేనే... ఓరకంట చూసాడు."

"కానీ ఆ అబ్బాయి ఆంధ్ర అబ్బాయి అని తెలిసింది కదా! మీ నాన్న ఒప్పుకోడు... లేదంటేనా ఎంత మంచి అబ్బాయో... మీరు ఇద్దరు ఈడూ జోడూ... పేర్లు కూడా కలిసాయి. ఇందు–చందు!" అంది సంజీవని.

నిజానికి తన తల్లి తన గదిలోకి వచ్చే సమయానికి, ఇందు ఫేస్‌బుక్‌లో చందు ప్రొఫైల్ చూస్తోంది.

చందు, తన వంక ఓర కంటితో చూడడం ఇందు కూడా గమనించింది. పైగా, తన తల్లి ఆ అబ్బాయి వివరలు ఆరా తీసినప్పుడే... తన తల్లికి ఆ అబ్బాయి అల్లుడిగా నచ్చే అవకాశం ఉందని అర్థం అయిపోయింది.

"అసలు నాన్నకు ఈ ఆంధ్ర–తెలంగాణ లొల్లి ఎల పట్టుకుందమ్మా? అక్కడి వారు–ఇక్కడి వారు పెళ్లిళ్లు కూడా చేసుకోకూడదు అనుకునేట్లు ఎందుకు ఆలోచిస్తున్నారు? ఇదంతా రాజకీయపరంగా వచ్చిందేనా?..." అంది తల్లి.

"లేదమ్మా! వేరే కారణం ఉంది!" అంది తల్లి.

"ఏమిటా కారణం?" **(సశేషం)**





# నెల నెలా నవ్వుల వెన్నెల





**ప్రపంచ తెలుగు కార్టూనిస్టులు** కలిసి ఏర్పరుచుకున్న వాట్సాప్ గ్రూపు సభ్యులు **ప్రతి నెలా ఒక అంశం** మీద హాస్యానందంలో వేసే కార్టూన్ల సమాహారం.


## ఈ నెల అంశం- భోగి మంటలు


















ధరల మంటల వల్ల భోగి మంట వేయలేక పోయాం... దీంతో సరిపెట్టుకోండి...!!
అగ్గిపెట్టె



బారెడు పొద్దెక్కాక లేస్తే ఇలాగ వుంటుంది మరి!!
Sitaram...



వీధి చివర భోగిమంటలేస్తున్నారంటే.. చూడ్డానికొచ్చా! సినిమానా???!
భోగిమంటలు


మొత్తానికి మీ కవితా సంకలనాలు అన్నీ ఇక్కడ ఖర్చయి పోయాయి...


ఆ 'అంకులే' అంతేరా బాబూ! ఏ మంట కనిపించినా ఆర్పేదాకా నిద్రపోడు ...అది 'భోగి' మంటయినా సరే!


నాన్నమ్మా! ఇటు రావొద్దు! నీ చేతికర్రని మంటల్లో వేసేస్తారు!!
Sambangi





# ఉగాది ప్రత్యేక సంచిక

# లేడీస్ స్పెషల్

**శుభకృత్తు నామ సంవత్సర ఉగాది సందర్భంగా ఆడవాళ్ళకు మాత్రమే మినీ కథల, కార్టూన్ల పోటీలు.**

తెలుగుపత్రిక చరిత్రలో మొట్ట మొదటిసారిగా మహిళలకై మాత్రమే నిర్వహిస్తున్న ఈ పోటీల్లో అత్యధికంగా పాల్గొని ఈ పోటీలను విజయవంతం చేయాలని హాస్యానందం ఆశిస్తోంది.

## మినీ హాస్య కథల పోటీ

**10 కథలకు వెయ్యి రూపాయలు చొప్పున 10 బహుమతులు**

- మీ కథలు రాత ప్రతిలో రెండు పేజీలకు మించకూడదు.
- డి.టి.పి అయితే ఒక పేజీ మాత్రమే!
- హాస్య ప్రధాన కథలకు మొదటి ప్రాధాన్యం
- కొసమెరుపు రెండవ ప్రాధాన్యం!

## కార్టూన్ల పోటీ

**20 కార్టూన్లకు 500 రూపాయలు చొప్పున 20 బహుమతులు**

- నవ్వించే కార్టూన్‌కి మొదటి ప్రాధాన్యం.
- బావుండే బొమ్మలు రెండవ ప్రాధాన్యం!
- కార్టూన్లు 300DPI లో స్కాన్ చేసి పంపాలి.

కథలు, కార్టూన్లు, మాకు చేరవలసిన ఆఖరు తేదీ- ఫిబ్రవరి 28,2022.
కథలు, కార్టూన్లు ఈ మెయిల్‌కి పంపండి-
**hasyanandampoteelu@gmail.com**

Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P

# తెలుగు కార్టూనిస్ట్‌ల దినోత్సవం 2022 సందర్భంగా
# కార్టూన్ పోటీలు



**శ్రీ తలిశెట్టిరామారావు జయంతి మే,20.**

**తెలుగు కార్టూనిస్ట్‌ల దినోత్సవం** సందర్భంగా

డా॥ కె.వి.రమణగారి ఆశీస్సులతో హాస్యానందం నిర్వహిస్తున్న

ఈ కార్టూన్ పోటీలో మన కార్టూనిస్ట్‌లు పాల్గొని

విజయవంతం చేయాలని కోరుతూ...

| | | |
|---|---|---|
| మొదటి బహుమతి | - ₹ 10,000/- | + ప్రశంసా పత్రం + జ్ఞాపిక |
| రెండవ బహుమతి | - ₹ 6,000/- | + ప్రశంసా పత్రం + జ్ఞాపిక |
| మూడవ బహుమతి | - ₹ 4,000/- | + ప్రశంసా పత్రం + జ్ఞాపిక |
| విశిష్ట బహుమతులు (20) | - ₹ 1,000/- | + ప్రశంసా పత్రం |

## బాపురమణ కార్టూన్ పురస్కారం-2022

2021 జనవరి నుండి 2022 జనవరి దాకా ఏ మీడియాలో నైనా మీరు వేసిన కార్టూన్లోంచి మీకు బాగా నచ్చిన కార్టూన్ ఒక్కటంటే ఒక్కటి పంపిస్తే వాటిల్లో ఒక దానికి బాపు రమణ పురస్కారం ఇస్తూ సన్మానించాలని నిర్ణయించాం!

**8000** రూపాయల పురస్కారంతో పాటు...

ప్రశంసా పత్రం, సత్కారం.

## శేఖర్ అవార్డు- 2022




ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీ శేఖర్ పేరిట **శేఖర్ అవార్డు 2022** కార్టూన్ పోటీకి **'ఆల్ లైన్స్...'ఆన్‌లైన్'** అనే అంశంతో కార్టూన్లు ఆహ్వానిస్తున్నాం!

**10,000** రూపాయల పురస్కారంతో పాటు ప్రశంసాపత్రం, మెమెంటో.

**కార్టూన్లు మాకు చేరవలసిన ఆఖరి తేదీ 2022, 1, ఏప్రియల్**


కార్టూన్లు ఈ కింది మెయిల్‌కి పంపవలెను.

**hasyanandampoteelu@gmail.com**



బాపురమణ అకాడమీ,
ఆత్రేయపురం-హైదరాబాద్ వారు
ప్రముఖ కార్టూనిస్ట్
కుమారి రాగతి పండరి
జ్ఞాపకార్థం ఓ మహిళా కార్టూనిస్ట్‌కి
**కుమారి రాగతి పండరి పురస్కారం**
అందజేస్తున్నారు.
వివరాలు హాస్యానందం
మే2022 సంచికలో..

Hasyanandam January-2022. RNI No. APTEL 08387/01/1/2003-TC

ఆంగ్ల నూతన సంవత్సర
మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు

చవకబారు వస్తువులు విలువైనవి
కావు...
విలువైన వస్తువులు చవకగా
ఉండవు!!

Jaquar

**Sambamurty Enterprises**
12-10-04, Convent Street, Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548